Great Learning opportunity....
Training on new generation

CAD/CAM/CAE
Technologies - CATIA V5

OBJECTIVE:

In this course you will learn state of the art, cutting edge leadin technologies in CAD/CAE - CATIA V5. At the end of the course you w be in a great demand to start your career in automotive, Aerospace other MNCs.

PARTICIPANT PROFILE:

Engineering / Polytechnic students and professionals with Mechanica Civil & Electrical backgrounds.

COURSE CONTENTS:

1. CATIA Basics & Tools
2. Sketcher
3. Part Design basics & advanced (Solid)
4. Shape Design basics & advanced (Surface)
5. Generative & Interactive Drafting
6. Structural Design
7. Sheetmetal Design
8. Knowledgeware
9. FEM & Kinematic Analysis

SALIENT FEATURES:

- Well-qualified experienced engineers trained by IBM Consultants.
- Visiting faculty from leading Auto & Aerospace Multi national companies.
- Latest workstations with Pentium 4, 256MB RAM, 32MB V RAM, 17 Color Monitor etc.
- Flexi lab timings.
- Exposure to live and practical projects.
- Placement Assistance.

Gama Solutions Inc is a subsidiary of Guru Information Solution USA, formed with an aim to provide world class services in CAD/PDM area to both domestic and international customers.

: For further details please contact :

GAMA SOLUTIONS INC.

t No – 9, Krishna Priya Apartments, Flat No. 201

Krishna Road TIRUPATHI

seshendra sharma
THE BURNING SUN
telugu poems with english translation

మండే సూర్యుడు

గుంటూరు శేషేంద్ర శర్మ
కవిత



గుంటూరు శేషేంద్రశర్మ

మండే సూర్యుడు

(*THE BURNING SUN*)

with english translation by the poet

Published by

THE INDIAN LANGUAGES FORUM

Goshamahal, Hyderabad-1

Firts Edition 1974

Available at :—

1. C. L. S. Bookshop, Nampally Station Road, Hyderabad.
2. Andhra Pradesh Book Distributors, 3237, Rashtrapati Road, Secunderabad.

Price Rs. 2-50

Printed at

DAKSHINA BHARAT PRESS

Khairtabad, Hyderabad-500 004.

Contents

INTRODUCTION

In the Burning Sun Seshendra Sarma's intensely felt ideas burst into poetry. It is his most mature poetic achievement. He has emerged in these poems as the chosen voice of his people. When we surmise the behaviours ofcultures and civilizations in history there is a great evidence of a people or a country knowingly or unknowingly engaged in an inward search for a voice that would represent the age. I quote from Seshendra Sarma's esssay on 'the poetry of Indianity' :

"*We in this country have really reached in our generation, the point when we are floundering in our way, waiting for a vision and a concept to lend a specific direction to our journey......*"

and again he says :

'*The forces of a great culture keep marshalling themselves together and march towards a direction gathering more and more momentum along centuries of developement, until they crystalise into an identifiable concept*'

'Burning Sun', in the context of Seshendra Sarma's whole thought contains some very poignant poems which have a strength and a massive purposefulness, a cogency, and his symbols have a

momentum. He does not give ordinary insight but an artistic expression to convey the sensibility of his age with the complete honesty as a poet; symbols like 'sun', 'men', 'horizon', 'road', 'fields', 'valleys', 'sweat', 'labour', 'blood', have acquired new meanings. The everyday words have a special significance a new expression, these are the new images of man that flow down the stream of the new consciousness adding a new dimension to the already existing world of thought. The best part of this collection are the poems that affirm the grandeur of the modern man,his awareness to the world around him. The common experience is shared and transformed into poetry investing it with the fervour of a new time.

His themes are new, fresh and freed from the mundane; in his poems his heart beats as loud as the hammer, his body wakes like a plough running through the earth breaking a way ahead and the content has a liberating voice filled with a music which is not to be found in common speech. These are perhaps the best poems from the pen of any Telugu writer, in the past or in the present. His poetic strength comes nearest to Aime Ceasaire. He has found that verse which makes you feel the vibration of the man's commitment. His delicacy of vision, the texture and movement of language are unequalled in Telugu. It is commonly said that after D. B. G. Tilak Telugu can boast of only one poet and that is Seshendra Sarma; but Seshendra Sarma belongs to a wider canvas and has more dynamism and poetic vision in his works. He can be compared favourably

with any outstanding modern poets of the West and perhaps he can be ranked with the progressive Urdu writers like Faiz Ahmad Faiz Ali Sardar Jafri etc.

Seshendra Sarma's intellectual equipment, his susceptibility of culture and civilisation, his sense of history and his cultivated taste in aesthetics leave me convinced of his power to represent the spirit of India and Indianity; he says himself:

'The culture that grew up on the soil of India and spread around, over a long duration of time, had curiously many crystalising stages in its history due to its uncommonly long duration. Generations pass under a culture reaching a point sometime when the perspective is blurred and people go floundering their way until at last a visionary rises and regroups the dissipated forces and composes an integrate picture; again the influence of culture revives and thus goes on the journey of man. This is the repeatedly made harvest on the soil of history, each age resurrecting and revisualising the peaks of human spirits from the debris of human mass......'

(*Essay on Poetry of Indianity*)

At this stage of history the world is torn between different ideologies all of which have lost their convincing power and no longer serve any purpose for the bewildered humanity It is evident that there is a crying need for changing our modes of thinking and it is here that this poet with his

native intellect has a purpose to serve. People have been fighting with words and weapons to establish an attitude that is not necessarily practical to a country and its people; sometimes they have blindly followed a road which led them no where. An ideology has to spring from the soil, it is conditioned by the circumstances of the individuals placed in a special situation and circumstances. Every ideology cannot fit the people like a crown. The solution to the modern world is neither exclusively in Marxism nor exclusively in Gandhism; it is in something which is an integration of the two ideologies. That perhaps is what the world is adjusting to accept today. It is the light of this thinking which illuminates the poet's mind.

'The search is an expanding force of the human spirit. It is the manifestation of search that is experienced in human life as culture. The shifting of the process of search from one level to another along the scale of human consciousness is the manifestation of culture in varying degrees in the human society. For instance when search operates on the key of the conscious level, a group of people experience the flowering of culture at its zenith and when it passes to the sub-conscious level, it suffers a period of semi-eclipse and when it falls in to the limbo of the unconscious, there is total fade out of the culture. Culture takes a few generations to witness or experience the whole range of its vicissitudes.'

(*Essay on Poetry of Indianity*)

One look at Indian History and we are aarew that India has passed through these phases many times : he says

'It is in these periods of expansion that India forged links of common bonds of a universal culture among different peoples of the world and brought out the truth of oneness of mankind.'

The 38 poems in this volume 'Burning Sun' are the drops of fire that his emotional sky has been dropping into his consciousness. In Seshendra Sarma the cultivation of the art of expression has been building up in a refined intellectual excercise to approximate itself or to catch the nuances of the liquid tongue of the modern man. When the boiling point of consciousness reached the boiling point of expression these drops of fire began to articulate on the horizons of his language.

'i and my pillow
dream
many dreams in the night
i and my pen
divide them by day
even though my feet are in chains
my dreams wander over the hills'

(One Star)

'when i sit to sculpture
my own world out of one dream
the sea threatens......'

(One Star)

These poems are roads that flow from the poet's heart, his thinking and from his emotional world to the grass roots of his India. Because even to this day his India is a village world, his India is still strewn over with bullock carts and in his India man still bears the plough in the fields.

'farmer bears the plough here
like Jesus bore the cross......'

Despite the great strides the modern world has taken in this century the poet's India still exudes the fragrance of nativity. The social and economic problems of the Indian cannot be equated with anybody elses. The Indian lives in a so-called free country yet chained to poverty and age old curses.

'i set in pain
and rise in happiness
i am the human sun'
(The Human Sun)

Seshendra Sarma's poems celebrate man, labour and sweat as the key to all civilizations.

'i am the drop of sweat, i am the sun
rising from the hills of human sinews
even though in my fist i hold
an ocean of history
i sculptured man silently'
(The Burning Sun)

What does freedom mean to a country when the people are devoid of their basic necessities,

where famine and drought are frequent visitors where man dreams on half fed or unfed stomachs.

'sunshine is hanging from the ceiling
of the skies
like strips of red flesh
i am a cruel carnivorous being'
(Hunger)

Even though machinisation is the answer to these needs of man, those dreams are still dreams for India.

'i come out of sleep and return into dream
i am that pain which cannot see the world'

'the dreams that i dream in the night
are bridges that i build over days'
(Me)

Daylight hurts him and unfolds the miseries of the people. And here in this poem there is a fascinating intellectual play

'to punish the chattering flowers
i flung my silence over them;
before him who sculptures life
out of earth,
before him who bends lines
out of space,
forms kneel–
the sky imprisoned in the zero
dreams of straight line
bathing in the colours of
sunrises and sunsets'
(Bunches Of Fruit)

In the poem 'boats' he says man makes boats with dreams with paper, with nights, with silences and with the murmuring sighs, then

'throws his life on the boats
as sail'

(Boats)

There is a revolutionary passion and irony in the poem 'The Native Place of The Sun', this poem is as important as 'Burning Sun,', 'Roads', 'Horizon', 'Falling Leaves', 'Eucalyptus Forest', 'Shipwreck' because these have a thinking content, the thinking is both progressive and poetic.

'in the countries of my words
where the sun does not set
there are only days
in which the gods
wearing crowns of sweat
take sun baths
there are no starry forests
where darkness reigns
my eyes when closed are sleeping apples
when opened my eyeballs are golden corn
swinging on sheafs
....
from the smoke of my wars rise the faces
of poems
frightened by the roar of my voice the poets
that hang to the pegs of time
fly away like crows;
....
....

if i lift, my hand is a burning flame
if i drop, it is the evening from which
a thousand rays hang
my body is the eternal fire
it is the native village of the sun'

(The Native Place of The Sun)

Seshendra Sarma's images and metaphors have a physical and often a double toned resonance of reality and nearness. His poems have a way of reaching the audience directly because there is no obscurity either in the language or imagery. Word construction, the nuance of thought and the shades of thinking are expressed lucidly and with great felicity. His sensuous poems are very moving and sensitive.

'skies outside are calling, come let us go–
let us run in the eucalyptus forests
which have grown tall as the
steeples of churches

....

we met once beneath these trees
that ruminate by night
loving memories of the sun
gathered by day;
here beneath these stars
that join the tired human race

....

come, let us run in those forests
collecting messages
left on the autumn leaves

for man
by the sun'

(Eucalyptus Forest)

And in the Falling Leaves, he says :

'To toast this age
one evening i lifted my glass
and saw in the wine shadows of falling leaves'

What is true for the West is not quite true for India; what is acceptable to the West is not implicitly acceptable to this continent for the simple reason that a people, a race, a culture, a civilization has its own roots and gives or grows its own flowers. Likewise the shades of thinking and expression take a different colour in every country.

In this country after Independence a great task fell on the shoulders of every thinking individual; it was to establish the fearless self of man on the horizons of our reborn nation, make a furious effort at rebuilding a broken country and pour into the new generation a consciousness of time and history.

'donot alight on my heart like flies
from the rubbish
donot bite as rats bite bread, rise like swords
from flames of sufferings
write on the walls of universal space the date
when the flies chased away the falcons
harken to the burning words

in the hearts of grain
lying in the fields that call you
he who bears the plough
on his shoulder and earns his hunger
'also earns the right to appease his hunger
if the sorrow of the crops
that rose this year is not appeased,
in the coming year
only fists bearing sickles
will grow in the fields.
i have become your road
which dreams for your marching footsteps'

(Flies)

The poem called 'Motherland' is very expressive of his nativity,

'this is the body
grown on the milk of your fields
this is the body which leaves its life
like an arrow
for you'

The poet's eyes disclose his restlessness and longing for the rise of the fearless self of man from the depths of slavery inflicted by history on his people with a thousand hands. It is not enough to unshackle the political feet of the country; the economic yoke has also to be lifted and the mind released from the cages of fear and slavishness. This agony we hear in his poem 'Lost Face' where he digs deep in the very con-

science of man and discovers his fearless self under layers of centuries of darkness.

'i was digging for a secret
in a narrow lane of my conscience
under the layers of many many nights
appeared the lost face of man'

(The Lost Face)

And as he measures distances of life with his contemplative mind, he says,

'there maybe many stones
yet there is only one stone
that measures distances
there maybe many birds
yet there is only one bird
which takes over the loneliness
of the stone'

(Only One)

His feelings against the injustice meted out to him by his contemporaries find poignant expression in the following lines,

'sitting on the pavement eating dreams from the eyes like ice cream with spoons, measuring my life with dark evenings–i distributed my wealth once with metres now i scatter with handfuls my future

i washed my heart in tears and dried it over poetry and walked past wearing people on my body like shawls

this country is a graveyard of my genius —
however fast you walk the distance is always
the same'

(Flowers & Silences)

The topography of his canvas is India from which he sees the world and his thrills and excitements are felt through the pulse of his fields, his millions and millions of tiny villages in which the soul of his India slumbers.

'look at the rising flames in the East

....

....

we snatch from the walls
our guns of desire
we flow like sun in the hills and valleys'

(Calling Roads)

Sun for this poet is a vibrating symbol of progress; in his repeated rise he brings the bright future to man's doorstep, reduces the distance between the present and the future.

'sun in the trees, sun in the clouds
sun in the waters, sun in the inner sky
sun in the outer sky
sun rises in my finger nails

....

....

.........sun grows in every fibre of the tree
and the tree bears a sun
in its womb'

(Sun The Father)

Here is a poem of great intensity and experience where the horizon descends into the inner self of man with the sky as parachute and then what happens,

'folding the sky horizon descended
into me vertically

in me the forests, rivers, mountains, villages and towns became straight lines, curves, triangles, circles and run into a pulsating drop

rivers turn back and flow into the hills, the hills go into their caves

men are merging into the trees, trees are merging into flowers, flowers into fruits, fruits into seeds, seeds into the earth and earth into the skies; the sky merges into the horizon

the horizon unfolds the sky and flies out of me
(Horizon)

The poet's imagination is stretched between the emotional and intellectual process of his personality. His internal world is alive and behind all his poems there is a vision and the conception of the universe and man's place in it. His poetry has a very suggestive edge, like flowing contours which the plasma of his mind suddenly leaves off into the atmosphere, his images float on in the reader's mind. There is a subterrainian insurgent pulse, his kind of craft is a great contribution to a new kind of poetry. Even in translation one experiences the newness of his ideas, his language and his themes. Seshendra Sarma is characteristically beyond the barriers of provincialism,

therefore the content of his poems are of a universal nature. This goes to prove that man situated anywhere on this globe can share with him the fruits of his thinking,unlike in the case of poets who cling to the borders of mere language. The translations by the poet are very ably handled and at times read as originals. Perhaps poets like Seshendra Sarma have something to impart to the Indo-Anglican writers of today !

Poetry needs a skill finer than the skill of mere craftsmanship, skilled verse also needs plasma, flesh and contours. Good verse must flow like a ring returning on its own rhythm like a tune perfected on experience, on collected moments, on a resonance of feeling. Even in the most modern verse there is a lyrical bondage with the intellect. In Seshendra Sarma's poetry thereis a consummate interplay of the self and the simmering humanity; its finality and perfection are conveyed in exquisite form. His word constructions lift the images from the earth like living people not dead metaphors or images. His lines are like the strands of sunrays flying, quivering, sprinkling, spreading, interweaving into the web of life and flowing off. Here the Sun vibrates in the poems of his inner world, in the very cell of his blood; signifying the vitality and vigour of an intellectual race;

> *'This wider consciousness is symptomatic of a deeper spirit which flows in the intricate arteries of Poetry in India.'*
>
> ('*Essay on 'Poetry of Indianity*')

At the heart of his poems there is an inviolable voice of the untamed spirit of man surging forever to contend against the brute forces; he says

Indianity or Africanity or Europeanity, they are all in the ultimate analysis the universal hunger of human spirit. As for the skin under which the spirit hungers, it is the paper on which the sun, the great painter weilds his rays like brush. And as the mother earth bends and tilts herself in her axiel rotation, so we, her children, fall into the different divisions of colour, the white, the brown, the yellow, the dark and so on But we are all building in this century the tower of Babel left unfinished by our fore-fathers and let us hope that this time the mischief of languages will fail on us, the determined sons of the modern age.'

Seshendra Sarma was born on 20th October, 1927, graduated from The Andhra University, with Physics and Chemistry,did his Law from the Madras University. He is an eminent Critic with many works to his credit. A scholar of Sanskrit well versed with Vedic and post Vedic Literatures and Indian Poetics, all of which lend him a vigorous scent of nativity. His involvement with the poetry of several countries in the world together with their histories and cultures, his versatality in Science, Politics and Economics are of great significance in assessing the calibre of this poet's mind and out-look of life. He combines in himself both the East and West in his mental

make up which gives fullness and perfection to his thinking as is evidenced in his poetic Works like 'Ritu Ghosh', 'Pakshulu', 'Sesha Jyotsana', and even in his Note Book 'Rakta Rekha'. He has written Plays and Short Stories. There is a scent of earth and sky in his language which pervades the pages of his creative works.

This book 'Burning Sun' is a contribution to modern Telugu Literature, and will undoubtedly leave its imprints on the wider canvas of Indian Literature.

Indira Devi Dhanrajgir

Gyan Bagh Palace
Hyderabad-500012.



ఉపోద్ఘాతం

నేను శేషజ్యోత్స్న వేస్తున్నప్పుడు ఆ పుస్తకం కోసం, కొన్ని పద్యాలుమాత్రమే నా స్నేహితులు సెలక్టు చేశారు. వాళ్ళ కారణాలు-ఆ ఏరిన పద్యాలు అప్పటికే ఉర్దూలోకి తర్జుమా అయి తయారుగా ఉన్నాయి, ఉర్దూ వాళ్ళలో ప్రచారం పొందాయి, పైగా ఆ పుస్తకాన్ని ఇంగ్లీషు ఉర్దూ హిందీ తెలుగు భాషల్లో వెయ్యాలని సంకల్పం, కనక ఇవే చాలు అన్నారు. అందుచేత వారి అభిరుచి ననుసరించి ఆ ఏరుకోవడం జరిగింది. అప్పుడు సంకలనంలో చేరలేక మిగిలిపోయినవి చాలా పద్యాలు ఉండిపోయాయి. మొహం చిన్నపుచ్చుకుని-విమానం ఎక్కనిచ్చారు గాదని. వాటితో తర్వాత రాసిన కొన్ని పద్యాలు కలిపి ఇప్పుడు 'మండే సూర్యుడు' అనే ఈ పుస్తకంగా వేశారు ఇండియన్ లాంగ్వేజస్ ఫోరంవారు. శేషజ్యోత్స్నలో ఉన్న కొన్ని పద్యాలు నిజంగా ఈ పుస్తకంలో ఉండవలసినవి. కానీ అవి అప్పటికే ఉర్దూలోకి అనువాదం పొందాయి- మనిషి, తరాల తరంగాలు, గాలులు, గోపురాలు, నూతన తీరాలు, పడవలు-తెరచాపలు ఇత్యాది. కనక ఈ పుస్తకాన్ని చదివేవాళ్లు గుర్తు పెట్టుకోవలసింది ఈ పుస్తకం ఆ పుస్తకానికి వాస్తవంగా పొడిగింపు అని. అయితే

ఒకేరకం పోలికలున్న పద్యాలు ఒకేచోట చేరడంచేత, ఈ పద్యాల రూపం వెనకటివాటికంటె విభిన్నంగా ఉండడంచేత, ఈ పుస్తకం రూపంకూడా శేషజ్యోత్స్న కంటే భిన్నంగా కనపడవచ్చు. కానీ ఇదంతా ఒకటే అనే మర్మం రాసినవాడికే తెలుస్తుంది. మిగతావాళ్ళకి తెలీకపోయినా నష్టంలేదు; తెలిసినా లాభంలేదు. కనక ఈ ఉపోద్ఘాతం నిజంగా అనవసరం, ఇది చెప్పడానికే రాస్తున్నట్లయితే—

నా కవిత్వం నాటినుంచీ నేటివరకూ గమనించిన వాళ్ళకి (అంటే ఋతుఘోషనించీ) ఒక అంతర్లహరి అన్నిటిలో అనుస్యూతంగా ప్రవహిస్తూ ఉండడం ద్యోతకం అవుతుంది. అదే ఈ మండే సూర్యుడు పుస్తకంలో మొదటి పద్యంలో స్పష్టమైన రూపం ధరించింది. అదే ఈ కవి జీవనాడి.

ఈ పద్యాలన్నీ నేనే ఇంగ్లీషులోకి తర్జుమా చేశాను- బాగుండనీ ఉండకపోనీ. ఎందుచేతనంటే దేశంలో ఇప్పుడు ముమ్మరంగా వ్యాపిస్తున్న ఇండో ఆంగ్లికన్ రచయితల జాతివారి ఇంగ్లీషు పుణ్యమా అని పూర్వం ఇంగ్లీషుచూచి బెదిరే మాబోటి వాళ్ళకు ఆ బెదురు కాస్తా పోయింది-వచన కవిత్వం వచ్చిన తర్వాత కవిత్వంమీద బెదురుపోయినట్లు. అటు ఆ ఇంగ్లీషును ఇటు ఈ కవిత్వాన్ని అందరూ వెంట్రుకతో సమానంగాచూచే ధైర్యం వచ్చింది. ముల్క్ రాజ్ ఆనంద్ ఇంగ్లీషును పంజాబీ ఉపభాషగా చేశా

డని గర్విస్తున్న ఈ దేశంలో మా వంటవాడుకూడా ఇంగ్లీషునవల రాయొచ్చునీ మా చప్రాసీ కూడా మహాకవి కావొచ్చని నాకు దృఢవిశ్వాసం కుదిరింది. అలాంటి మహానుభావులకు మన అగాధమిలు బహు మతులుకూడా ఇస్తూఉండటంచేత నా దృఢవిశ్వాసానికి ప్రబలమైన ఋజువుకూడా దొరికింది.

ఈ పుస్తకంలో మొదటిపద్యాన్ని మెచ్చుకొని "ఇన్సాన్-మెహారె దరెక్షా" అనేశీర్షికతో ఉర్దూలోకి అనువాదంచేసిన మిత్రులు ఉర్దూ పండితకవులు శ్రీ అక్తర్ హసన్‌గారికి నా కృతజ్ఞత. హైదరాబాద్ ప్రముఖ దినపత్రిక సియాసత్ (4-10-74) లో ఆ తర్జుమాను అందంగా ప్రకటించి నా కవిత్వాన్ని ఆదరించిన సంపాదకులు సహృదయులు శ్రీ ఆబిద్ అలీఖాన్‌గారికి వారి సహసంపాదకులు శ్రీ మెహబూబ్‌హుసేయిన్ జిగర్‌గారికి నా అభివాదములు. ఈ పుస్తకానికి ఉపోద్ఘాతంరాసిన సుప్రసిద్ధ ఆంగ్ల కవయిత్రి శ్రీమతి రాజకుమారి ఇందిరాదేవి ధనరాజ్‌గిర్‌గారికి నా ప్రేమపూర్వక కృతజ్ఞత. ఈ పుస్తకం రాసిననాకు...పువ్వులో రాళ్లో

ఈ సందర్భంలో నా కృతజ్ఞత చెప్పాలి- యావద్భారతదేశం నాలుగు మూలల్నించీ లక్నోనించీ మద్రాసువరకు బొంబాయినించి కలకత్తావరకూఉన్న ఉర్దూ పత్రికలు, సంచికలు ప్రముఖ ఉర్దూకవులు విమర్శకులు రాసిన బహుమాన పూర్వక సమీక్షలకు

ఉత్తరాలకు—

శేషజ్యోత్స్నని నీలంకే పంఖ్ అని తర్జుమా చేసిన కవి సోదరుడు డా॥ గియాజ్ సిద్దికీ గారికి ప్రత్యేక అభినందనలు.

నా కవిత్వాన్ని అధికాధికంగా మెచ్చుకుంటూ ఉత్తరాలు రాసిన శ్రీ అలీ సర్దార్ జాఫ్రీ, సజ్జాద్ జహీర్, ఆనంద్ నారాయణ్ మల్లా, దిన్‌కర్, జాన్ నిసార్ అక్తర్ ప్రభృతులకు నా స్నిగ్ధ కృతజ్ఞత.

తన డైరీలో నా 'పడవలు తెరచాప'ల్ని ప్రశంసించిన మహాకవి దినకర్ పాపం ఇప్పుడులేడు. ఆయన అన్నాడు, ఒకప్పుడు మేం ఢిల్లీలో కలిసినప్పుడు, "మీ మిగతాపద్యాలు ఇంగ్లీషు తర్జుమాతో నాకు పంపండి హిందీ చేస్తాను. మీ శేషజ్యోత్స్న హిందీ లిప్యంతరణ ఉర్దూయేకానీ హిందీ కాలేదుకదా. కనక మళ్ళీ అట్లా చేయొద్దు"— ఆయన ఇటీవల హైదరాబాదు వచ్చినప్పుడు గవర్నమెంటువారి దయవల్ల నేను కర్నూల్లో ఉండడంచేత ఆయన్ని కలుసుకోలేక పోయాను. మమ్మల్ని అడిగాడట పదేపదే.

తెలుగు మహాజనుల్లో నా కవిత్వం మీద ఆదరాభిమానాలు చూపేవాళ్ళు బహుకొద్దిమంది. వాళ్ళెందరో లేరు; నాకు తెలిసి శ్రీ యం.ఆర్. అప్పారావు గారు, పిలకా గణపతిశాస్త్రిగారు, బి.కె. రావుగారు ఆర్. యస్. సుదర్శనంగారు, సహజానందగారు,

ఇట్లా వీళ్ళని వేళ్ళమీద లెక్కించవచ్చు. ఇంకా ఎవ రన్నా ఉన్నారేమో, ఉండరనే నానమ్మకం. వాళ్ళకు నా హృదయపూర్వక నమస్కారాలు.

మూడువంతులు ఈ పుస్తకంలో పద్యాలన్నీ హైదరాబాదు ఆకాశవాణివారు ప్రసారం చేశారు. వారి సౌజన్యంతోనే ఆపద్యాల్ని ఇందులో చేర్చారు ప్రచురణకర్తలు. ఈ పుస్తకం రాబోయే ముందు బహుస్వల్ప వ్యవధిలో కార్యక్రమం ఏర్పాటుచేసి. పద్యాల్ని 10-12-74 రాత్రి కావ్యాంజలి శీర్షికలో నాచేత గానం చేయించి నన్నాదరించిన ఆకాశవాణి వారికి ఎంత కృతజ్ఞుడో్న చెప్పడానికి వీల్లేదు. ప్రత్యే కించి పండితవతంసులు పూజ్యులు శ్రీ కె. వి. నర సింహశాస్త్రిగారికి నా నమోవాకాలు.

ఇందులో కొన్ని పద్యాలు ప్రముఖంగా ప్రక టించి నన్నాదరించిన ఆంధ్రప్రభ వారపత్రిక వారికి నేనెంతో ఋణపడి ఉన్నాను- ప్రత్యేకించి పూజ్య మిత్రులు రసవద్విద్వాంసులు సంపాదకులు శ్రీ విద్వాన్ విశ్వంగారికీ నా కృతజ్ఞత అనిర్వచనీయం.

ఇందులో నా రస్తా అనే పద్యం నా హితులు- స్నేహితులు నిడమర్తి ఉమారాజేశ్వరరావు గారికీ ప్రేమ పూర్వకంగా అంకితం చేయబడింది.

హైదరాబాదు
12-12-74

గుంటూరు శేషేంద్రశర్మ

For my wife Indira
(Rajkumari Indira Devi Dhanrajgirji)

మండే సూర్యుడు

THE BURNING SUN

మండే సూర్యుడు

నేను చెమట బిందువుని
కండల కొండల్లో ఉదయించే లోకబంధువుని
గుండెలతో నాకు దోస్తీ
నేనుండేది బాధలబస్తీ
సింధువంత చరిత్ర నా పిడికిట్లో ఉన్నా
చెప్పకుండా మనిషిని చెక్కిన శిల్పిని

వెళ్ళిన పక్షుల గుంపులు వెనక్కి రాలేదని
ఆక్రోశిస్తున్న అడవుల్లో

The Burning Sun

I am the drop of sweat, I am the sun
rising from the hills of human sinews,
hearts are my friends
I live in the city of sufferings
although in my fist I hold an ocean
of history,
I sculptured man silently—

wings that carried the birds
did not bring them back
I am drinking thick darkness
in the haunts of those foretsts

చిక్కటి నక్షత్రాలు కలుపుకుని
చీకట్లు ఆస్వాదిస్తున్నా
స్మృతులతో అల్లిన పైటచెరగు పట్టుకుని
నాదేశం పాదాలు పెనవేసుకుంటున్నా

చెట్లకు వ్రేలాడిన శిరసులు పూస్తున్నయ్
కొమ్మల్లో పూలై
గోళీదూరిన గుండెలు కదులుతున్నయ్
గుడిలో ఘంటలై
ఎందరు ఎన్నిరాత్రుల రక్తంపిండి ఇచ్చారో
ఈ దినంకోసం
మన పంచల మంచు బిందువులై
వ్రేలాడుతున్నారు......

which cry out in agony for the birds
that did not return;
clutching at the garment woven of memories
i twine myself to the feet of my country;—

heads that were hanging to the trees
smile as flowers today in the branches;
hearts that received the bullets
ring in the temple of our land like bells;
blood of their nights squeezed and offered
by how many to bring forth this day
they are hanging like icicles
on the ridges of our roofs;—

ఇదిగో నాది ఇనప పిడికిలి
కాలపు కఠిన శిలల్లోంచి కాంతిజ్వాల
త్రవ్వి తీస్తా
ఎదిరించే శతాబ్దాల నిదురకు
నిప్పంటిస్తా
సముద్రాల విరహంతో పరుగులెత్తే నదుల్ని
ఆగండని కేక వేస్తా
ఆ రంగులేని బంజర్లకు ఆకుపచ్చ
పులమమంటా
దేశంనించి పారిపోయిన నవ్వుని
తిరిగి రమ్మని ఆహ్వానిస్తా
పువ్వుకోసం వెతుక్కుంటున్న
సీతాకోకచిలక్కి ఒక
పూలతోట యిస్తా:
పిల్లల్ని రాత్రిముక్కలు
వెన్నెట్లో ముంచుకుని
కొరుక్కుంటూ తినమంటా

look, it is an iron fist i have
i shall excavate the flame of light
from rocks of time
i will set fire to the sleep of resisting centuries—
to the rivers that run in passion after the sea
I cry halt, command them
to paint the colourless arid lands in green,
invite back the smile which fled away
in terror from this land,
to the butterfly trudging hungrily for a flower
i shall give a garden—

సూర్యుడు
ఈ శుభదినాన్ని
మోసం చెయ్యనివ్వను
ఈ దేశపు ప్రాచీరేఖ మీద
సూర్యుడు
ఉదయించకపోతే
మండే నా గుండెచీల్చి
దానిమీద పెడతా
ఎర్రటి
నా కండలతో
ఎండలు కాయిస్తా.........

come, children, eat
bits of night mixing it in the moonlight;
i shall not allow the sun to cheat this sacred day;
if he wakes not on the horizon of this land
i shall tear my burning heart
and put it in his place,
with the scarlet of my living flesh
illuminate this earth.

నేను

నిద్రనించి బయటికి వస్తాను
స్వప్నంలోకి వెళ్ళిపోతాను
నేను లోకాన్ని చూడలేని
బాధని

రాత్రి నేను కనే కలలు
దినాలమీద కట్టే వంతెనలు
నేను పాట కాలేకపోయిన
స్వరాన్ని

నా భాష తననిండా బాధలు నింపుకుంది
నేను అధరాలమీద మౌనం విధించుకున్న
పర్వత శ్రేణిని

Me

i come out of sleep
only to return into dream
i am that pain which cannot see the world

the dreams that i dream in the night
are bridges that i build over the days
i am that note which could not become a song

my language filled itself with pain
i am that range of mountains
which has inflicted silence
on its lips

చీకట్ల దాస్యం
ఛేదించుకుని
చుక్కలు నా వాక్యాలై
సూర్యుడిలో కలిసిపోతున్న
చిట్టచివరి రాత్రిని

రోజూ
ఉదయాద్రి శిఖరంమీద
రక్తకాంతులు చిందే
గుండ్రటి పాటని

I am that last night
whose stars, breaking their
slavery to darkness,
become my sentences
run and merge themselves with the sun

each day i rise
on the peaks
of horizons of the morning
i am that circle of song
which scatters scarlet light all around

సూర్యుడి స్వగ్రామం

సూర్యుడు అస్తమించని
నా మాటల దేశాల్లో
చెమట ముత్యాల కిరీటాలు దాల్చిన
దేవతలు
ఆ తపస్స్నానాలు చేసే
దినాలేగానీ
చీకట్లు చెఱలాడే
నక్షత్రాల అరణ్యాల్లేవు
మూస్తే నా కళ్ళు
నిద్రిస్తున్న ఆపిల్ పళ్ళు
తెరిస్తే నా గుడ్లు
వరివెన్ను కన్నవడ్లు

The Native place of the Sun

in the countries of my words
where the sun
does not set,
there are only days
in which the gods
wearing crowns of sweat
take sun baths
there are no starry forests
in which darkness reigns
my eyes, when closed are sleeping apples.
when open, my eyeballs are golden corn
swinging on sheafs;

నేను గురక పెట్టినా విశ్వానికి నిద్రపట్టదు
నాయుద్ధాల పొగల్లోంచి
పద్యాల ముఖాలు పుడతాయి
నాగొంతు జలపాతానికి బెదిరి
చెదిరిపోతారు కాకుల్లా
కాలపు మేకులకు వ్రేలాడే కవులు
నడిస్తే నాఅడుగులు
మబ్బుల్లో పరుగెత్తే పిడుగులు
ఎత్తితే నాచేయి
మండే అగ్నిజ్వాల
దించితే
వేయికిరణాలు వ్రేలాడే
సాయంసంధ్య

even my snore disturbs
the sleep of the universe—
from the smoke of my wars rise the faces
of poems,
frightened by the roar of my voice
poets that hang to the pegs of time
fly away like crows :
when i walk, my steps are like the thunder-bolts
that gallop in the clouds;
if i lift, my hand is a burning flame;
if i drop, it is the evening
from which a thousand rays hang;

నా శరీరం
ఒక శాశ్వత హోమం
అది సూర్యుడి స్వగ్రామం
నేను ప్రసరించే కాంతుల్లో ప్రశ్నలు
మధ్యాహ్నాలు నడుస్తున్న మార్గాలు
నీకు వదిలిపెట్టి
చీకటి లోకాలకోసం
వెతుక్కుంటూ పోతాయి
దిగంత రేఖ మీదికి
ఎక్కే సూర్యుడ్ని
కావలిస్తే
నా వేలిమీదికి
ఉంగరంగా ఎక్కిస్తాను.

my body is the eternal fire,
it is the native village of the sun—
in the light that i spread
questions leave to you highways
tread by mid-noons,
and run searching
for worlds of darkness—
this sun which ascends the horizon
every day
if i wish
i can get him to ascend my finger
as a ring

రాలే ఆకులు

ఈ యుగాన్ని అభినందిద్దామని
మధుపాత్రిక ఎత్తాను ఒక సంధ్యలో
రాలుతున్న ఆకులనీడలు చూచానుఅందులో
జీవితంరాలుస్తోంది క్షణాల్ని హేమంతపత్రాల్లా
ఆశలుమాసిపోతున్నాయి ప్రత్యూషనక్షత్రాల్లా

మనం ఆయువుకోసం పీల్చే వాయువులో
హాహాకారాలు పోసింది ఈ యుగం
బలవంతాన చేతికిచ్చిన విషపాత్రిక
ఈ జగం

సూర్యుడిక్కడ కుమ్మరించే తేజస్సు
మండే ఇసుకదిబ్బల్లో పోసే హావిస్సు

Falling Leaves

To toast this age
one evening i lifted my glass
and saw in the wine shadows of falling leaves
hopes fading every minute as stars by dawn—

this age has filled in the living breath sighs;
world, a hemlock thrust into our hands,
where
the sun wastes his light
on the sand dunes of this land—

ఇది మానవతాలహరి
దారికోల్పోయిన ఎడారి

నాగరకత విప్పివేసి
నర్తిస్తోంది నాదేశం
కోర్కెల ఆర్కెస్ట్రాలో
పెరుగుతోంది ఆవేశం
ప్రశ్నల సైన్యాలు
చేస్తున్నాయి
వీధుల్లో విన్యాసం
ఈభయానక దృశ్యంమీద
ఎప్పుడుదయిస్తాడో
సూర్యుడు —

a desert this
in which the stream
of humanity lost its way;
my nation is engaged in a nude dance
having shed the clothes
of civilisation;
Passion rises in the blaring orchestra
of revenous desires
while questions parade the highroads of life

ఉదయిస్తాడొకప్పుడు -
సహస్ర కిరణాలతో
ఈ ఆకులు కోల్పోయిన
లక్షలాది నగ్నవృక్షాలకు
జీవనదానం చేస్తాడు
స్నేహితుడా,
సముద్రంలాంటి
ఆ కన్నీటిబొట్టెందుకు
ఈ సాయంకాలంపూట-
తాగు,
ఆశామధువొక గుక్క తాగు
ఉదయించబోయే
ఉషస్సుకోసం
ఉర్రూతలూగు—

when will the sun rise again
on this terrible scene of debris
with emerald gifts to distribute
to the colonies of nude trees,
O friend lift the glass
why spread the tear like a sea on the evening
take a sip of hope and look for the rising sun

ఒక్కటే

రాళ్లెన్ని ఉన్నా దూరాన్ని కొలిచేరాయి
ఒక్కటే

పక్షులెన్ని ఉన్నా ఒంటరితనాన్ని
తనమీద వేసుకుని
దిక్కులతో చూపులు కలిపే పక్షి
ఒక్కటే

దిక్కులెన్ని ఉన్నా
చూపులతో మాట్లాడే దిక్కు
ఒక్కటే

Only One

there may be many stones,
yet there is only one stone
which measures distances

there may be many birds,
yet there is only one bird
which takes over the loneliness of the stone
and meets the horizon with his eyes

there may be many horizons,
yet there is only one horizon
which speaks to your eyes

మాటలెన్ని ఉన్నా
పొందిందీలేదు
పోగొట్టుకున్నదీ లేదు
ఈ వెలుగు చీకట్ల
సంగమంలో
అని చెప్పేమాట
ఒక్కటే

జీవితం అంతా అరిగిపోగా
చివ్వరి రేణువులా మిగిలి ఉన్న
నా ఉనికి అంతా
ఒక్క జ్ఞాపకం
ఒక్కటే

there may be many words,
    yet there is only one word
which tells you nothing is lost,
nothing is gained in this confluence
of light and shade

after a whole life wears out the last particle
that remains as my existence,
is only one memory

నిశ్శబ్దాలు

మనుషుల బజార్లు
తరిమివేస్తే
నిశ్శబ్దం
కొండల్లోకి పారిపోతోంది

కాలం నీళ్ళలా
వేళ్ళనించి కారిపోతోంది
ఋతువులు
సాలెపురుగుల్లా
కళ్ళలోయల్లో
గీతలల్లుతున్నాయి

Silences

chased away by the human bazars
silence fled into the hills,

time flows like water slipping
out of the fingers,
seasons like spiders weave
lines in the valleys of the eyes

కొండల నిశ్శబ్దాన్ని
బొట్టు బొట్టుగా చప్పరిస్తున్నప్పుడు
చప్పుడుచేశే నాగుండెను కూడా
క్షమించలేను—

అడవిని పక్షిపాటతో కొలుస్తాను
లేకపోతే
సెలయేటితో కొలుస్తాను.

అడవిలో అగ్నిజ్వాలలు
కాషాయ వస్త్రాలు ధరించిన
సన్యాసులగుంపుల్లా
పరుగు లెత్తుతున్నప్పుడు
చెట్ల శరీరాలు గట్టిగా కౌగలించుకుని
స్పందించే వాటి గుండెలువింటూ
భోరున ఏడుస్తాను

drop by drop when i sip the silence
of the hills, i cannot even excuse my own heart
which pulsates disturbing beats

i measure the forest with the song of a bird
or with the meandering stream
when saffron flames run amuck like a crowd
of sanyasins in the forest, i embrace
the bodies of tress and listening to their
heart beats, I cry loudly.

దిగంతరేఖ

ఆకాశాన్ని ముడిచివేసి
దిగంతరేఖ నాలోకి దిగింది
నిలువుగా —

నాలో అరణ్యాలు నదులు
పర్వతాలు గ్రామాలు పట్టణాలు
ఋజు రేఖలై వక్రరేఖలై
కోణాలై వర్తులాలై
పరుగిడుతున్నాయి
స్పందించే ఒక బిందువువైపు;

నదులు వెనక్కి తిరిగి
కొండల్లోకి పోతున్నాయి
కొండలు తమ గుహల్లోకి
పోతున్నాయి

The Horizon

Folding the sky horizon descended
into me vertically
in me the forests, rivers, mountains, villages
and towns become straight lines, curves, triangles.
circles and run into a pulsating drop
rivers turn back and flow into the hills,the hills
go into their caves

మనుషులు చెట్లలో కలిసిపోతున్నారు
చెట్లు పువ్వుల్లో కలిసిపోతున్నాయి
పువ్వులు పళ్ళల్లో
పళ్లు గింజల్లో
గింజలు భూమిలో - కలిసిపోతున్నాయి
భూమి ఆకాశంలో కలిసిపోయింది
ఆకాశం దిగంత రేఖలో కలిసిపోయింది

దిగంత రేఖ ఆకాశంవిప్పి నాలోంచి
ఎగిరిపోయింది
మళ్ళీ సముద్రంమీద పడుకుని
నక్షత్రలోకాల్ని చూస్తూ ఉంది

నాలోకి
రా రా రా అని
పిలుస్తూ ఉంది—

men are merging into the trees, trees are merging into flowers, flowers into fruits, fruits into seeds, seeds into the earth and earth into the skies; the sky merges into the horizon

the horizon unfolds the sky and flies out of me and resting on the sea horizontally, again, keeps gazing at the worlds of stars,

keeps calling me, come, come, come... ..

పోదాంపద

బయట ఆకాశం పిలుస్తోంది పద
చర్చిల శిఖరాలకు మల్లే పెరిగిన
ఆ యూకెలిప్టస్ అడవుల్లో పరుగిడుదాం పద
ఎక్కడ కెంపులొలికే కెమిలియాలు నిశ్శబ్ద
మాధురిలో
నీలి నీలి కలలు కంటున్నాయో
ఎక్కడ చెట్లు యౌవనపు ఆకుల్ని
రాలుస్తున్నాయో
భూమి నాగరకతల్ని రాల్చినట్లు,
ఆ యూకెలిప్టస్ అడవుల్లో పరుగిడుదాం పద—

Eucalyptus Forest

Skies outside are calling, come let us go–
let us run in the eaucalyptus forests
which have grown tall as the steeples of churches
where red Camalias are dreaming in silences

మత్తెక్కి కొండల గుండెలమీద గంతులేస్తున్న
ఆ మబ్బుల తాగుబోతుల్లో కలుద్దాం పద
పొలాల్లో రాలిన చెమట బిందువుల్ని
ధాన్యపు ముత్యాలుగా మార్చి
భూమి గాయాలను మాన్పుదాం పద
ప్రేమ వానల్ని కురుద్దాం పద

మన అధరాలకు అడ్డువచ్చే నీ ముత్యాల
దండలా
ఎందుకీ స్నేహితులు మన మధ్య
ఈ రోజుల్లో వాళ్ళొక మిథ్య
కాలం అన్ని వస్తువుల్లోనించి సత్యపు
సువర్ణాన్ని
దొంగిలించుకుని పారిపోయిన ఈ రోజుల్లో—

come, let us join those drunkard clouds
that are jumping intoxicated
on the hearts of the hills
let us erase all the wounds of the earth
turning drops of sweat into pearls of grain
let us rain love

why these friends between us ?
they are like your pearl necklace
which comes between our lips :
these so called friends are a lie
like all things today from which
time has stolen away
the gold of truth

ఇదిగో ఈ చెట్ల క్రింద
ఈ నక్షత్రాల క్రింద
కలిశాం మనమొకప్పుడు—
పగలు ఎండ త్రాగి
రాత్రి నీడల్లో సూర్యుడి స్వాదు జ్ఞాపకాలను
నెమరు వేసుకుంటున్న
ఈ చెట్లక్రింద

భూగోళం మీద
ఆకలిగొన్న మిలియన్లు చేసే అనంత
ప్రయాణంలో పాల్గొంటున్న
ఈ నక్షత్రాల క్రింద
మనం కలిశాం-

we met once beneath these trees
that ruminate by night
loving memories of the sun
gathered by day;
here beneath these stars
that join the tired human race
in their eternal march on earth—

ఇక్కడే ఈ మిమోసా శాఖల క్రిందనే
ఈ ఇంద్రనీల పర్వతాల్లో విరిసిన
డేలియాలు, కెమిలియాలు, లిల్లీలు, డైసీలు
ఇంకా ఏవేవో కొండపూలేరి తెచ్చి
నిన్ను పూజించాను

ఇక్కడే
ఈ పచ్చలుమిసే నికుంజ పుంజాల మాటున్నే
నా కుంచె
శబల భావాల రంగుల్లో ముంచి
నీ పాదాల మీద చిలిపిగా పికాసో బొమ్మలు
గీచాను

beneath this mimosa
with dahlias, camalias, lilies, daisies
with varied flowers gathered from these
sapphire hills I worshipped you
beside this jade green branch,
i painted your feet
and Picassovian drawings
using the brush of my thoughts

అప్పుడు పరిసరాలు
రంగుల భాషల్లో గుసగుసలాడుకున్నాయి
కొండ వాగులు నీలినీళ్ల కాగితాలమీద
మెరిసే చేపల అక్షరాలతో
జిలిబిలి కవితలు రాశాయి

పోదాం పద ఆ అడవుల్లోకి
ఎక్కడ రాలే హేమంత పత్రాలమీద
సూర్యుడు మనిషికోసం
సందేశాలు రాస్తున్నాడో
ఆ అడవుల్లోకి—

then the surroundings whispered
to each other in the language of colours
rivulets in the hills scribbled inarticulate poems
on sheets of blue water
in the shinning script of fishes

come, let us run in those forests
collecting messages left on the autumn leaves
for man
by the sun

ఈగలు

చెత్తకుప్పల్లో పుట్టిన ఈగలై నా గుండె మీద
వాలకండి; ఎలుకలై దాన్ని
రొట్టెముక్కలా కొరక్కండి;
కష్టాల అగ్నుల్లోనించి ఖడ్గాలై పుట్టండి
ఈగలు డేగల్ని తరిమికొట్టే తారీఖు
రోదసి గోడలమీద రాయండి-
పిలుస్తున్న పొలాల్లో ఫలిస్తున్న ధాన్యపు
గుండెల్లో
మండే మాటలు వినండి-
నాగలి భుజాన వేసుకుని
ఆకలి సంపాదించుకున్న వాడే
ఆకలి తీర్చుకునే హక్కును కూడా
సంపాదించుకున్న వాడు

Flies

do not alight on my heart like flies
from the rubbish
do not bite as rats bite bread, rise like swords
from flames of sufferings
write on the walls of universal space the date
when the flies chased away the falcons
harken to the burning words
in the hearts of grain
lying in the fields that call you—
he who bears the plough
on his shoulders and earns his hunger,
also earns the right
to appease his hunger;

ఈ ఏడాది మొలిచిన పైర్లకు
దుఃఖం తీరకపోతే
వచ్చే ఏడాది వట్టి కొడవళ్లు పట్టుకున్న పిడికిళ్లే
మొలుస్తాయి
నేనే మీ రస్తానై కలలు కంటున్నాను
వడివడిగా నడిచే మీ ముందడుగు కోసం

మన మందరమూ తుఫానుల్లో నడచిన
వాళ్లమే
ఒక చిన్న తారతో దినమవుతుందా
మండే సూర్యుడు కావాలి
పదండి మీ జెండానై ఎగురుతాను
చెత్తకుప్పల్లో పుట్టిన ఈగలై నాగుండెమీద
మాత్రం వాలకండి-

if the sorrow of the crops
that rose this year is not appeased,
in the coming year
only fists bearing sickles
will grow in the fields
i have become your road
which dreams for your marching footsteps,
all of us must walk through the storm,
a small star cannot make a day,
we want a burning sun.
I shall become your flag and fly
in the skies, come,
let us go
but donot alight on my heart like flies
from the rubbish

ఓడ మునిగి పోయింది

అంతరాత్మ కల్లోలంలో
అకస్మాత్తుగా మునిగిపోయింది
ఒక ఓడ
మండే సూర్యమండలాలు మోసుకొస్తూ—
దూర దూర తీరాలకు చేరి ఉంటాయి
భగ్న నౌకా శకలాలు ......

అస్తమించే నక్షత్రలోకాల్ని
ఆవులిస్తూ చూచింది కాలం
పసిఫిక్ సముద్ర మంతటి నోరు తెరుస్తూ
ఆకాశం రాత్రంతా గడిపింది
తారల గాలి వానల్లో

Shipwreck

A ship sank in the raging storms
of my conscience
carrying cargoes of burning suns

the wreckage reached distant shores
time gazes at the setting constellations
yawning like the Pacific sea
the sky passed a restless night
disturbed by hurricanes of stars

విరిగిన నా పద్యాల అవయవాల్లో
వెతుక్కుంటున్నాను పచ్చిరక్తం కక్కే
భయంకర నేత్రాలతో,
గెలక్సీల శిథిలాలు క్రిక్కిరిసిన
ఆకాశపు పేలికల్ని !

నిశమ్రింగిన రంగులు
ఇంకా ఉదయించలేదంటూ
నాగొంతు ప్రతి ధ్వనులే
నా మీదికి దూకుతున్నాయి!

i was searching with flaming eyes
in the scattered limbs of my verses
scraps of blue skies
crammed with ruins of galaxies
echoes of my own voice attack me
shouting
that the colours swallowed by last night
have not yet risen

ఉద్రేకించిన సముద్రాల్లా
ఉర్రూతలూగుతున్నాయి కండరాలు:

నా గీతిక నన్నే చూచి
గడగడ వణకింది—

the restless sinews
are rocking with rage like rough seas
in terror
my poem looked at me
and trembled

పళ్ల గుత్తులు

నోటినిండా సూర్యుడ్ని కొరుక్కుని
తింటున్నా
పెదవుల కొసల్నించి ఎర్రకాంతుల రసం
జారిపడుతోంది-

అడవుల్లో సంచరిస్తూ దారి తప్పిన
లంబాడీ ఒంటరితనం
నా యెదట పడింది......

Bunches of Fruits

I was eating the sun
biting mouthfuls of it,
from corners of my lips
the juice of red rays
dropping;
the gypsy loneliness
which wanders in the forest haunts
strayed into my presence...

పళ్ళు కాలాన్ని వేటాడే క్రూరమృగాలు
చూపులు గగనంలో ఎగిరే గాలిపటాలు
ముద్దులు నన్ను అద్దుకునే నా ప్రతిధ్వనులు—

వదరుబోతు పువ్వుల్ని శిక్షించాలని
నా నిశ్శబ్దాన్ని వాటిమీదికి రువ్వాను-

మట్టితో జీవ శిల్పం మలిచే వాడిముందు

fruits are the cruel beasts
that hunt time
eyes are the kites that fly
in the blue skies
kisses are echoes
that stroke my cheek;—
to punish the chattering flowers
i flung my silence over them:
before him who sculptures life

శూన్యంతో రేఖలు వంచే వాడిముందు
రూపాలు మోకరిస్తాయి:

సున్నలో బంధింపబడ్డ ఆకాశం
ఉదయాస్తమయాల రంగుల్లో స్నానంచేసే
ఋజురేఖ కోసం
కలలు కంటూ
ఉంది—

out of earth
before him who bends lines
out of space,
forms kneel—
the sky imprisoned in the zero
dreams of the straight line
bathing in the colours of
sunrises and sunsets

సూర్య బిందువు

చీకటి రాబందులు
నా కనుగ్రుడ్లు తింటున్నాయి

చెవుల్లో గంభీర నిశ్శబ్దపు
ఘంటలు మోగుతున్నాయి

మొదట ఉదయించే ఏ తారకైనా
మొక్కుదామని
మోకరించాను

The Drop of Sun

Vultures of darkness
are eating my eyeballs
ringing in the ears
are bells
of deep silence
i knelt to pray
any star
that rises first

చివరకు
నరాలు బిగించి
నా రక్తబిందువులతో
దీపాల తోరణాలు కడుతున్నాను
గాలికాదు వాటిని
తుఫాను కూడా ఆర్పలేదు
ఏ అంగూరురక్తం తాగి
అనుభవిస్తున్నావో ఆ నాజూకు
నిషా

at last i tightened my nerves;
with my own drops of blood
made festoons of lights:
now not only the winds
but even the storms
can not blow them off.
The delicate intoxication
which you enjoy drinking
the blood of the grape,

అది
ఆ చితికిపోయిన ప్రాణి
నీ చేతిలో కోల్పోయిన
జీవన తృష

ఇదంతా ఎంతసేపు
రాత్రి పాలల్లో ఎప్పటికయినా
పడక పోదు
ఒక సూర్య బిందువు.

it is the thirst of life
lost by the crushed being
at your hands

how long will it be?
only until
in the milk of night
falls
a drop of sun

జింకలు

ఒక పావురం లా
రాత్రి
నా గుండె మీద వాలింది

బాధల తుఫానుని
ఒక్క నవ్వుతో తుడిచివేశాను

The Spotted Deers

Like a dove
night alighted
on my heart

i wiped away
a whole–storm–of–pain
with one smile

కలల్లో జింకల్ని
తరుముకుంటూ పోయాను
కలం ఎక్కుపెట్టి

ఒక అశ్రువు నన్ను మోసం చేసినా
చంద్రుడు లోకం మీద
తన తెల్ల జెండా
ఎగురవేశాడు.

i went chasing spotted deers
in the dream
holding the pen as my stringed bow

though a tear cheated me
the moon unfurled
his white flag on the world

శాంతియాత్ర

దూర దూర సీమలకు
మనిషి చేతి కందని సీమల కెక్కడికో
కొండల ఒడిలోకి
అడవుల గర్భకుహరంలోకి
ఎక్కడికో - పదమంటుంది
నా ఆత్మ
గాలి రైళ్ళలోకి దూకుతుంది
మేఘాల బిడారుల్లో కలుస్తుంది
దిగంత రేఖమీద మెరిసే నిశ్శబ్దం కోసం
పెరుగుతున్న తృష్ణ
తీర్చుకోవాలంటుంది

Pilgrimage for Peace

My soul craves for travel
a long pilgrimage for peace
far far beyond the borders
into the lap of hills
into the womb of forests
he plunges himself
into the trains of winds
hops over caravans of clouds
to quench his thirst
for silence
glimmering
over the yonder horizon

స్వప్నాల్లో కూడా వెంటాడే
నగ్న వృక్షాల వాడల బారినించి
పారిపొమ్మంటుంది

ఒక కలలోకి ప్రయాణం చెయ్యాలని
కలలు కంటుంది
ఏ కలలో జీవరాసులు
రెక్కల మీద ఎగురుతుంటాయో
గాలిలో తియ్యటి అక్షరాలు
వెద జల్లుతూ

and to escape
from the grotesque colonies
of naked trees
that haunt his dreams
forever

he dreams
for a journey
into a dream
where the whole world
of living beings
fly
on wings
scattering sweet
syllables in the air

ఏ కలలో, రాలుతున్న ఆకుకూడా
నేల మీద పడేముందు
ఒక గీతికపడవలో తేలుతూ
పడుతుందో
సూర్యుడు ఆకాశపు నీలిహాలులోకి
ప్రవేశించినప్పుడు
కొండలు మేలుకుంటాయో
అడవులు మేలుకుంటాయో
దేశద్రిమ్మరిలా తిరిగే
సోమరి గాలిలో నించి
కలలు పుప్పొడిలా
రాలుతుంటాయో

where
even a leaf
before it falls
to the ground
plays around
sailing
in a boat
of a song,

where the sun
comes into the drawing room
of the sky
as the hills wake up
woods wake up
and the wind wakes up
to wander about
like a dreamy nomad,

ఎక్కడ ప్రాణం గుంపుల్ని వీడి
ఒంటరి తనంలో ఓలలాడుతుందో
నిశ్శబ్దంతో సోదరత్వం
అనుభవిస్తుందో
ఎక్కడ ఎత్తయిన వృక్షాల బారులు
నిశ్శబ్దాల ఊరేగింపులా
కదులు తుంటాయో
ఎక్కడ కొండల మండువాలో
భూమ్యాకాశాలు పెళ్ళి చేసుకుంటాయో

where rows and rows
of tall trees
take out long processions
of silences
where
the marriage of earth and sky
is solemonised
in the cathedral of blue hills

ఎక్కడ పేరులేని పక్షి
కొమ్మలో కూర్చున్న మాత్రాన
పరిసరాలు పద్యాలుగా మారుతాయో
ఎక్కడ ఎర్రయూకెలిప్టస్ చెట్టు
సంధ్యలో స్నానం చేసి ఆకుల కొసల్లో
ఎర్రపూల బిందువులు వ్రేలాడుతుండగా
ముందుకు వస్తుందో

where a nameless bird
merely sitting in the branch
turns the surroundings
into a tune,
where
red–gum and sandlewood trees
bathe in puddles of evening
and arrive
with drops of red flowers
hanging
from tips of leaves,

ఎక్కడ ముద్దుగా
ఇంటి మీదికి ఒరిగిన
జాబిల్లి ముద్ద
చేతి కందుతాడనిపిస్తుందో
అక్కడికి
ఆ కల లోయల్లోకి
పోదాం పద మంటుంది ఆత్మ
నగ్న వృక్షాల బారినించి
తప్పించుకుని
శాంతి యాత్ర చేద్దాం
పద మంటుంది-

where the moon like a child
crawls
over roof of the house
and
tempts you to clasp him
with your hands—
to the valleys of that dream
my soul longs to go
beyond the reach
of those haunting naked trees
this is the pilgrimage to peace

నా దేశం వెన్నెముక

కాగితాల పడవల్లో
కలలు ప్రయాణాలు చేస్తున్నాయ్
సముద్రాల రస్తాల్లో
తమ జెండా లెగరేస్తూ
కాలపు రేవులు దాటి
గమ్యాన్ని చేరుతున్నాయ్
మట్టిని ధాన్యంగా మార్చే
వట్టి పొగని నాగరకతగా వడికే

The Spine Of My Country

Dreams are travelling
in paper boats
passing ports of Time
towards the horizons
of dawn
pregnant with sun
waving flags
on the highways of oceans

ఆ
ఎదురులేని ప్రజాశక్తి
ఇతిహాసం పాడుతూ
సూర్యమండలాన్ని కడుపుతో ఉన్న
సుందర దిశవైపు
పోతున్నాయ్

Singing epics
of human power
which turns the silly earth
into grain and fruit
spins civilisations
out of mere smoke

వంగి పోతున్న దేశానికి
నింగి ఎత్తు వెన్నెముక
నిర్మించే పండుగలో
పాల్గొంటున్నాయ్
జాతి బాహువులకు కండరాలై
ఛాతీ కిరువైపులా నిలవడానికి
పరుగు లెత్తుతున్నాయ్

కలల రక్త నాళాల్లో
రక్తం కాదు
భావితరాల కోసం
బలైన ప్రాణాలు
ప్రవహిస్తున్నాయ్

they drive into mines
to return
as brigades of iron
rush into woods
to emerge
as rising axes
set aside mountains
to make their way

it is not blood
that flows in their veins
it is the life breath
of those

ఎవరి గుండెల ఉయ్యాలల్లో
ఊగిసలాడిన
శిశువులో
వారి సమాధుల మీద
పూలై రాలడానికి
గాలితో కలిసి
పోతున్నాయ్

who gave up themselves
for
the children of tomorrow

masses of them
are moving
to join in the great festival
of building
sky–high–column–of–spine
for the drooping
country
they are marching
to stand as muscles
and
to become the swarthy hands
of the nation;

కాగితాల పడవల్లో
కలలు
ప్రయాణాలు
చేస్తున్నాయ్.

as children
in the cradles
of whose hearts
they rocked
on their pathetic graves
to drop
as flowers of homage.
they are journeying
with the wind

dreams are travelling
in paper boats

కోల్పోయిన ముఖం

హేమంత చంద్రుడు ఏడ్చి ఏడ్చి
కృశించాడు
ఇటుకలు గోడల్లో
నిద్రిస్తున్నాయి
వీథిలాంతర్లు కూడా
ఆవులిస్తున్నాయి-
చిన్న నక్షత్రం చేత్తో పట్టుకుని
అంతరాత్మ సందుల్లో ఒక రహస్యాన్ని
తవ్వుతున్నాను
ఎన్నో కోట్ల రాత్రుల పొరల కింద
బయట పడింది
మనిషి కోల్పోయిన ముఖం
వెయ్యి కిరణాలతో

The Lost Face

The crescent
wept, wept and then waned,

bricks are sleeping in the walls
street lamps
have also begun to yawn

holding a little star in my hand
i was digging for a secret
in a narrow lane of my conscience;
under the layers of many many nights
appeared the lost face of man
emitting a million rays,

నేను అన్నాను
"మా నర నరాల్లో రక్తమై
ప్రవహిస్తున్న నీ కాంతిమండలం
నిద్రిస్తున్నా ఆగదు
పద
మా ఉదయ రేఖా శిఖరాలు
అధిరోహించు
ఈ లోకం మనదే
మనిద్దరం
ఒకే ఎర్ర తామరపువ్వు
పంచుకుందాం"

i said: your orb dissolved
into my body flows
as rivers of blood
in my countless arteries
and
does not stop
even when I sleep,
come
ascend the peaks of my horizon
this world is ours
let us share
the same lotus

చేతిలో నక్షత్రం
చెట్ల కొమ్మల్లోకి ఎగిరిపోయింది
వీధి లాంతర్లలో జ్వాలలు
వీధుల్లోకి దూకాయి
ఇటుకలు నిద్రలేచి
ఇళ్లు కూలదోశాయి
చంద్రుడు ఆకాశం నించి
కిందికి దూకి
అందరికీ
వెన్నెల పంచిపెట్టాడు

suddenly the star
from my hand flew away
into the branches,
flames from the street lamps
jumped out onto the streets,
bricks woke up
and
brought down the houses,
moon jumped out of the sky
to distribute its light

పిలిచే రోడ్లు

అవిగో తూర్పున జ్వాలలు
పీడిత మానవులెత్తిన
మోదుగు పువ్వుల మాలలు
వ్రేలాడే మన కోర్కెల
బందూకులు లాక్కుందాం
కొండల్లో కోనల్లో
ఎండల్లా ప్రవహిద్దాం
అవిగో తూర్పున జ్వాలలు
పృథివీతల రుధిరంలో
ఉప్పొంగే తరంగ హేలలు

The Calling Roads

Look at the rising flames in the East
scarlet garlands of Aparna flowers
are raised
by the world's trampled millions,
we snatch from the walls
our guns of desire
we flow like sun
in the hills and valleys
look at the rising flames in the East
waves that surge
in the blood of the earth

రోడ్లన్ని రమ్మంటున్నయ్
ఎర్రమరక లిమ్మంటున్నయ్
రక్తం కారే కాళ్ళని
ముందుకు పొమ్మంటున్నయ్

మండే గుండెల జెండా
లెగరేస్తూ పోదాం
చీకట్లను చీల్చివేసి
సూర్యుడ్ని పిలుద్దాం

the roads are calling
yearning
for your bleeding foot prints
urging
you to go forward

we march
flying the flags
of burning hearts,
we rend
darkness as under
welcome the sun

అదిగో తూర్పున జ్వాలలు
వచ్చే తరాల కోసం
చచ్చే వీరుల జ్వాలలు

look at the rising flames in the East
flames
of dying martyrs
for
coming generations

తండ్రి

చెట్లలో సూర్యుడు
మేఘాల్లో సూర్యుడు
జలాల్లో సూర్యుడు
ఆకాశంలో సూర్యుడు
లోపల సూర్యుడు వెలుపల సూర్యుడు
సూర్యుడు నా గోళ్ళలో ఉదయిస్తాడు—

Sun the Father

Sun in the trees sun in the clouds
sun in the waters
sun in the
inner sky
sun in the outer sky
sun rises in my finger nails

చెట్లు
లక్షలాది ఆకులతో
ఎండ తాగుతాయి
సూర్యుడి శిశువులుగా
బ్రతుకుతాయి
నరనరాల్లో సూర్యుడి
అంశ వృద్ధి పొందుతుంది
చెట్టు సూర్యుడిని
గర్భంలో ధరిస్తుంది

trees drink the sun
with their million leaves
and
grow as the children
of the sun;
sun grows in every fibre
of the tree
and
the tree bears a sun in its womb

గర్భంలో లేత జ్వాలలు
ముడుచుకుని
శిశువు
సమాధిలో ఉంటాడు
చెట్టు గర్భం
అంతర్లోక ఆకాశం
అగ్ని
అంతః సూర్యుడు—

child with sleeping flames
his folded limbs,
lies there
in suspended consciousness;
the womb of the tree
is the sky of the inner world;
transmutation of sun
into agni
the sun
of internal sky—

అగ్నిలో కిరణాలు దాచుకుని
లోకంలో రంగులన్నీ
పోగు చేసుకుని
వెళ్ళిపోతాడు సూర్యుడు
చెట్లు జలాలు పువ్వులు ఆకాశాలు
అన్నీ రూపాలు కోల్పోయి
అంధకారానికి
స్వాధీనమై పోతాయి
మానవుడు
తండ్రిని కోల్పోయి
అగ్నిని ఆశ్రయిస్తాడు —

sun hides his light
n the agni;
when he withdraws
all colours and departs
water, trees
flowers and skies
lay down their forms
and surrender to darkness

man, orphaned by the sun
helpless before darkness
prays to agni

భూమి పెడమొగం పెట్టినప్పుడు
సూర్యుడు తన కిరణాల్ని
మేఘాల్లో నిక్షిప్తం చేస్తాడు
ఆకాశంలో మేఘాలు
చెట్ల సోదరుల్లా పెరుగుతాయి
సూర్యుడు జలంగా మారి
భూమిని వరిస్తాడు
వానచినుకు ఉయ్యాలలో

when the earth turns away
sun
deposits his light
in the clouds;
the clouds grow like cousins
of trees in the sky;
in the cradle of rain drop
which is liquid sun

మానవుడు
లేత చేతులూ కాళ్ళూ ఆడిస్తూ
నవ్వుతాడు
రోజూ సూర్యుడు
ప్రాచీ రేఖ మీద బాలుడై
ఆడుకుంటాడు నాతో
నిత్యబాలుడైన నా తండ్రికి
నమస్కారము——

man
kicks his tender hands and feet,
sun the father
smiles each day
on the eternal horizons
of Time
like a boy–
to Him
my childish father
i pray

పువ్వులు - నిశ్శబ్దాలు

ఈ మసకచీకటి-ఈ మసకవెల్తురు-ఒక దానిలో
ఒకటి మసలే ఈ మసకతనం, శిరస్సుల్లో
నక్షత్రాలుదాల్చి పొడవాటి నీడల్లా నిల్చి ఉన్న
ఈ చెట్లకు మరింత పొడవును సమకూరుస్తోంది-
ఈ నిశ్శబ్దం ఈ చీకటికి మరింత లోతును సంత
రిస్తోంది. చీకటీ నిశ్శబ్దమూ పెనవేసుకున్న
ఈ అద్వైతంలో నిద్ర లేస్తోంది నా మనస్సు;
ఇప్పుడు శబ్దమే కాదు ఒక చిన్న కాంతికిరణం
కూడా ప్రశాంతికి భంగమే. ఈ క్షణంలోనే
సాక్షాత్కరిస్తాయి లోతైన సత్యాలు, ఇప్పుడే
అర్థమయింది శబ్దంలో కాదు నిశ్శబ్దంలో
రాగం నివసిస్తుందని.

Flowers and Silences

The dim darkness – the diffused light–dimness of one mixing into the other – imparting more length to the long trees that are standing like stretched out shadows wearing stars in their hair – silence is imparting more depth to the darkness – in this advaita where darkness is merged into silence my mind wakes up – now not only sound but even a ray of light is a violent disturbance to the profoundness of peace – in such moments that deep truths unveil themselves- –now i realise it is not in sound but in silence melody lives –

పువ్వుల్నించీ నిశ్శబ్దాల్నించీ పుట్టిన వాడ్ని.
వెళ్ళేటప్పుడు నా చేయి పూలగుత్తికి తగిలింది:
అయ్యో! దెబ్బతగిలిందేమో అన్నాను. కానీ,
నీకా నాకా అన్నది ఆ పువ్వు నవ్వుతూ.
నా కలం గుండె చిటిలి రక్తం చిందింది.
మరి ఈ కలాన్ని ఏ కాగితం భరిస్తుందో
చెప్పలేను

i am born out of flowers and silences – while passing, my hand brushed against a flower, i asked 'are you bruised ?' – But 'me or you' ? smiling the flower questioned back–the heart of my pen broke and spilt blood–i donot know which paper can bear this pen

ఆకాశాలు ఒరిసే అడవుల నిశ్శబ్దంలో
చెట్ల మ్రాకులు ముక్కుతో కొట్టి శబ్దాలు
ప్రతిధ్వనింపజేసే వడ్రంగి పక్షి, క్రోటన్సు
మొక్కల్లో ఏం చేస్తుంది ?

పళ్లు తిన్నట్లు దినాలు తిన్న నేను ద్రాక్ష
పళ్ళంత కన్నీటి బిందువులు తింటున్నాను.
ఎండలకు భయపడి నీడలు ఆశ్రయించాను.
ఫుట్‌పాత్ మీద కూర్చుని కన్నుల్లో కలల్ని
గిన్నెల్లో హిమలేహ్యంలా చంచాల
చంచువులతో ఆస్వాదిస్తున్నాను.

in the gigantic silences of forests which touch the blue skies the carpenter bird pecks at the trunks of great trees which echo far reaching sounds–what can he do among the tiny crotons ?

i ate days like fruits–now i eat drops of tears like grapes–frightened by sun took refuge under shades–sitting on the pavement eating dreams from

చీకటి సాయంకాలాలతో జీవితాన్ని
కొలుచుకుంటున్నాను. వృత్తాలతో కొలిచి
పోశానొకప్పుడు నా ద్రవ్యాన్ని, దోసిళ్ళతో
వెదజల్లు తున్నానిప్పుడు నా భవితవ్యాన్ని
దశదిశలకు ఎగిరిపోనిమ్మని దాన్ని-
కన్నీటిలో గుండెపిండి కవిత మీద ఆరవేశాను.
జనతా శాలువా కప్పుకుని చరచరా వెళ్ళి
పోయాను. దేశదేశాల జ్వాలల సభల్లో
నా దేశద్రిమ్మరి కంఠం విప్పి భూనభోంతరాలు
కలుపుతూ గానం చేశాను.

eyes like ice cream with spoons measuring my life with daik evenings–i distributed my wealth once with metres now i scat:er with handfuls my future letting it fly in all directions—

i washed my heart in tears and dried it over poe-try-walked past wearing pecple on my body like shawls–in the assemblies of flames countries abroad i raised my gypsy voice and sang mixing earth and sky–

ఈ దేశం నా ప్రతిభకొక సమాధి. ఎంత
వడివడిగా నడిచినా సరే ఎప్పుడూ దూరం
అంతే.
ఈ నేల నా రక్తం తాగాలని దప్పి
గొన్నది. ఆముదపు చెట్ల నీడల్లో
హాయిగా నిద్రిస్తున్న ఈ దేశానికి
సూర్యుడిలో కలం ముంచి గ్రీష్మగీతం
రాద్దామని తెల్లకాగితం పుచ్చుకున్నాను.

this country is the graveyard of my genius – however fast you walk the distance remains the same this land is thirsty for my blood it is snoring in the little shades of pigmy trees-i picked my pen and dipped it in the sun to write a summer song for my nation–

ఎండల జెండాలు

ఎండల జెండాల ఊరేగింపు!
భగ్గున మండే గగనానికి
ఒగ్గిన దోసిట్లో
విప్లవ తుఫాను—

The Flags of Sun

A procession
of
flags of sun!
in the hands
lifted to furious
skies
a storm
of revolution—

నా దేశం ఎండలవాడ

కొండల శిఖరాల మీదికి
గుండెలాంటి
లోయల్లోకి
మండుతున్న పాటలు
విసిరి కొడతాము
ఎండలు తింటాము
ఎండలు తాగుతాము

my country
a colony of suns–
we fling
into valleys
of hearts
onto peaks
of mountains
burning songs
we eat sun
we drink sun

ఎండల్లో మండి మండి
లోహ శరీరాలై నాము
లోహ మనుష్యులం మేము

we burn
in the sun
day in day out,
we are
moving bodies
of iron
we are
metallic men—

గుండెలు
ఎండల కంకితం చేశాము

వేదంలా ప్రవహించే
స్వేదంలో
మృగత్వం పిండి
ఎండల మీద ఆరవేశాము

ఎండల జెండాలు పుచ్చుకుని
ఎడతెగని
ప్రయాణంలో చేరాము

**our hearts
we dedicated
to the colonies
of sun,
we squeezed
the inside
animal
in rivers
of sweat
flowing
like the spirit
of Vedas**

మేం వెళ్లే రస్తాల్లో
బస్తీల్లో
నిస్సహాయ వృక్షాలు పూస్తున్న
రక్తహీన పూల పెదవుల మీద
ఒళ్ళు విరుచుకుంటున్నవి
నగ్నంగా
ఏవో నవ్వులు

and dried them
on strings
of sun,
holding
flags of sun
joined
the unending
journey

through streets
towns, villages
that we pass,
on lips
of anaemic flowers
blossoming
on helpless trees
peels of laughter
stretch
their naked bodies

ఎన్నాళ్ళో పెంచి
పోగుచేసిన వాళ్ళు
ఎండల తలపాగాలతో
వెళ్ళిపోతూ ఉంటే
మిలియన్ల గొంతులెత్తి
ఏడుస్తున్నవి ధాన్యపు రాసులు—

గుండెలో
నాగలి గుచ్చుకుని
కెవ్వున కేక వేసింది
ధరిత్రి—

heaps of grain
in the fields
cry
with million
voices
when their parents
walk away
with folded hands
with mere turbans
of sunshine;
plough
piercing
in the heart
earth
raises
a painful shout

ఇదిగో
ఆకాశం సవాలుగా
మనిషి మీద
ఎండను విసిరి వేస్తే
మనిషి
బంతిగా ఎగురగొట్టాడు
సూర్యుడ్ని
ఆకాశంలోకి—

look
if the sky
flings the suu
as a challenge
on man,
mau
kicks the sun
like a ball
back
into the sky

నక్షత్ర బిందువులు

చెట్టు పరచిన నీడమీద
ఒక
చిన్న పొద నుల్చొ ఉంది
బొద్దుగా ముద్దుగా—
కొమ్మమీద పక్షి వాలింది
పొదమీద పువ్వురాలింది......
పొద
పైకి చూచింది
నాకు భయం వేసింది,
ఇక
వెళ్ళిపోతుందేమో అని
పలకా పుస్తకాలు తీసుకుని—

Drops of Stars

In the shade spread by the tree
a
tiny bush is standing,
such a gentle little thing;
bird perched on the branch
flower dropped on the bush......
the bush looked up,
i was afraid
it might walk away
with its slate and books

ఎదట రంగులతో స్పందించే
చిత్రంలో చిన్న పొద
ఇప్పుడు
నా తలపుల నక్షత్ర బిందువుల్ని
బొట్టు బొట్టుగా చప్పరిస్తూ ఉంది—
దానిమీద ఎగిరే సీతాకోక చిలుక
నా చూపుల శాంతికి భంగం కలిగిస్తోంది
ఈ దృశ్యంలో
పక్షికూడా తావులేదు
పూల వాహనాల మీద కింజల్కాలూ
కుసుమ పరాగాలూ మాత్రమే ఎక్కుతాయి
పరిమళాలు కూడా
గాలి ఊచలు పట్టుకుని
ప్రయాణం చేస్తాయి...

now the small bush
in the picture before me
pulsating with flaming colours,
he is sipping the starry drops
of my thoughts,
a butterfly sauntering over it
disturbs the peace of my eyes;
in this living scene
there is no place even for a bird,
filaments and pollen
only board the vehicles
of flowers,
even perfumes
must hold the rods of winds
and travel

ప్రతి వస్తువూ ఒక వ్యక్తిత్వంతో
మసలుతున్న ఈ చిత్రంలో
దేన్ని కదలించినా మరొకదానికోసం,
నా ఊహాల లోకాల్లో
బాధల తుఫాను రేగుతుంది
అప్పుడు నా కళ్లు మాట్లాడే
భాషల అర్థాలు
ఎవ్వరికీ తెలీవు——

in this picture
every object
lives
with individuality;
removing anyone for another
evokes a tempest of pains
in the worlds of my thoughts,
then the meanings
of the language
which my eyes speak
no one can understand

ఆకలి

ఆవులిస్తూ లేచాను
కళ్ళు నులుముకుంటూ
ఆకలి దిక్కుల్ని
దహిస్తోంది
సూర్యుడు ప్రాచీరేఖ మీద
ఉన్నాడు
అలమారు మీద ఆపిల్ పండులా—
నా మీదికి నేనే
ఎక్కాను
దాన్ని అందుకుని
తిందామని;

Hunger

Woke up yawning
rubbing my eyes,
hunger
is burning the world
around
i saw the sun
on the horizon
like an apple
on a cupboard
i climbed
over myself
to grab it
and
eat it

ఎండ
కండల్లా వ్రేలాడుతోంది
ఆకాశపు మండువా
అంచుల్నించి;
నేను క్రూరమైన మాంసాహారిని
రోజూ నన్ను తిని
గ్లాసెడు నా చెమట తాగి
తేన్చేవాడు
నున్నగా టొమాటోపండులా
ఉన్నాడు

sunshine is hanging
from the ceiling
of the skies
like strips
of red flesh
i am a cruel
carnivorous being

right in front
of me
is the ripe
shinning tomato
the cannibal
who eats me
every day

వాడ్ని
తిమితిమింగలాల్లాంటి
వాక్యాలతో
తిడతా
వాడ్ని తిని
సముద్రాన్ని గటగట
తాగివేస్తా
ఈ ఎర్రటి ఉదయం-

**and belches
drinking
a glass of my sweat
i shall
rebuke him with
sentcnces
of sharks and whales
i shall eat him
and drink the ocean
in one gulp
this red morning**

చీకటి తుఫాను

ఈ చీకటి ఇలా వీస్తోందేమిటి !
పెను తుఫానులా—
దేశం మీదికి ముంచుకు వస్తోంది
మినుకు మంటున్న దీపాల్ని కూడా
మిగల నీకుండా ఆర్పి వేస్తోంది
కనపడిన దాన్నంతా
కబళిస్తానంటోంది
ఓహ్ !
ఏమి చీకటి !
ఏమి తుఫాను !

Dark Storm

Why is it blowing so fierce ?
this gigantic storm
sweeping over the country,
a dark heavy blast
blowing off
even the feeble lamps
twinkling
their last light,
swallowing
all that it meets
O what darkness
what a storm

పాపం ! పసిపిల్లలకు
పగలింకా రాలేదు
ఆ సూర్యగోళాన్ని
ముందుకు ఎందుకు తోయవు
ఈ చీకటి ఎందుకు చీల్చవు
నీ సంకల్ప ఖడ్గంతో
ఓ మానవుడా !

ఇవిగో నీ మెడలో
సూర్యమండలాల్లాంటి
స్వేద బిందువులు——

a pity
the day is not yct .
bequeathed to the children,
why do you not
push forward that burning
globe of sun
why do you not
rend the darkness
with the torch
of your will
O man
around your neck
a garland of sweat
each drops
a million suns

బిందువు-సింధువు

నీ మట్టితో చేసిన బొమ్మని
నీ గాలితో ఊపిరి పీల్చుకునే జీవిని
నీ కమ్మని పలుకులు
చిలకలై నా కొమ్మల్లో
పాటలుపాడే తోటని—
ఇది
నీ పొలాల పొదుగులు పితికి
పెంచిన తనువు
నీ కోసం
ప్రాణాలు బాణాలుగా వదిలే
ధనువు—

Motherland

i am the doll made of your earth
i am the living being
breathing your air
i am the garden
in whose branches
your words are parrots
this is the body
grown on the milk of your fields
this is the body
which leaves its life
like an arrow
for you

కానీ తల్లీ
నీ పొలాల్లో
ధాన్యం కూలిల కోసం
ఏడుస్తోంది
గుండె
కన్నీటికోసం ఏడుస్తోంది
తల్లీ
నీ వెప్పుడు నా కొక పట్టెడు మెతుకులు
పెడతావో
ఒక్క నిజమైన కథ చెపతావో
ఎదలో చోటిచ్చి
నిదుర పొమ్మంటావో

but O mother
in your fields
grain is crying for workers
heart is crying for tears
mother
when you can give me
one morsel of food
when you can tell me
one true story
when you give me
a place in your heart
and
one wink of sleep

అప్పుడు
నీ పాటలు
పక్షులై విహరిస్తా యాకాశంలో
నీ నవ్వులు
పువ్వులై వికసిస్తాయి
భూమండలంలో
నీ యెండలు
జెండాలై ఎగురుతాయి
దిగంతాల్లో
నేనొక కన్నీటి బిందువునై
కలిసిపోతాను
మానవతా సముద్రంలో—

then
your songs will fly
in the heavens
like birds
your smiles
will blossom
like flowers on earth
your flags
will fly like suns
in the horizons

i become
one drop of tear
to merge
into the sea of humanity

వాన

వర్షం
వెయ్యి చేతులతో
నా తలుపు కొడుతూ ఉంది

వీధిలో రౌడీ గాలి చేతుల్లో
కొమ్మలు
విలవిల కొట్టుకుంటున్నాయి

ఎంత దూరాన్నించి
వచ్చిందో
ఏ సందేశం చెపుతుందో
ఈ వాన

Rain

rain
is knocking at my door
with a thousand hands

in the hands
of the rowdy winds
branches are wriggling
in the streets

from what distances
this rain has come
carrying
what messages
for me

బురదలో మండూక సమూహాలు
యుద్ధాలు చేస్తున్న గోల

వర్షం వెళ్ళిపోయింది
మబ్బుల రథాలెక్కి

నాగలి
బుజాన వేసుకుని
వస్తున్నాడు సూర్యుడు
కొండ శిఖరాలెక్కి

i cannot hear
across the tumult
of wars
of
armies of frogs
in the mud

the rain left
on the chariots
of clouds

with a plough
on the shoulders
the sun ascended
the peaks
of hills

జలదానం చేసిన మేఘాలకి
జోహార్లు చెప్పాయి
చరచరాలు
భూమిలో ఉన్న
చిన్నారి గింజ
మెడబయట పెట్టి
మొదట వచ్చిన రెండాకుల్ని
చేతులుగా జోడించింది
కృతజ్ఞతతో

to the clouds
that distributed gifts
of water
the whole world
of created things
are paying homage

the little seed in the earth
projected her neck
and
with the first two
shoots of green leaves
folded
her hands

సముద్రాలు నీ చీరెలు

నీవే నాకు కవిత్వం నేర్పావు
నీ భాష జలపాతంలా
నా గుండె లోయల్లోకి దూకి
ప్రవహిస్తుంది నరనరాల్లోకి—
నీ పలుకులు తేనెటీగలై
పూల కాగితాల్లో ఎగురుతున్నాయి
నీ వాక్యాలు
కామాలు ఫుల్‌స్టాపులు లేని నదులై
అడవుల్లో
పరుగులెత్తుతున్నాయి

Oceans, your Saris

you taught me
the poem, the muse
your language
jumps into the valley
of my heart
runs over my veins
like a waterfall
your words are the bees
that buzz
over the paper of
flowers,
your sentences
are streams
that meander in the forests
without a comma
or a full stop;

హేమంతాల గుంపులు
పోగుచేసే ఆకులు
నీవు రాసే పేజీల పరంపరలు——

చెమట బొట్టుకు
నీ హృదయం కోల్పోతావు
చేతుల నిండా
ధాన్యం నింపుతావు
సముద్రాలతో శరీరాన్ని
కప్పుకుంటావు
నాగరకతతో మా నగ్నత
కప్పుతావు

leaves that autumn gathered
year after year
are reems of paper
on which you write

you give your heart
for a mere drop of sweat
and
fill our hands
with lots of grain,
you cover your body with oceans
and
our nudity
with civilisations,

గింజెలు తింటావు
పూలు ఉమ్మివేస్తావు - అందుకనే
మేఘాల్లో బంధింపబడిన
చినుకు
నీ యెదలో చోటుకోసం
తహతహ లాడుతుంది—

you swallow seeds
and
spit flowers
that is why
that rain drop
imprisoned
in the cloud
frets for a place
in your heart

ఫులుస్టాపు

నా ముందొక కిటికీ పెట్టు
దానిముందొక పచ్చ లుమిసే
పచ్చికనేల పరువు
దానిమీద పూలుకురిసే
ఒక పొగడ చెట్టు పెట్టు
దాని మీదికి కెంపులొలికే
ఒక పూలతీగ అల్లు పెట్టు

Full Stop

Keep a window before me
spread a lawn before it
place a tree over that
leave a creeper onto it
drop a butterfly
over the creeper
to flutter

దాని మీద ఒక రంగుల పద్యంలా
సంచరించే సీతాకోక చిలుక
వదలిపెట్టు—అంతే...
నా జీవితం
వాక్యంలా పరుగు లెత్తుకుపోయి
అక్కడ
తన ఫులుస్టాపును కలుస్తుంది.

like a colourful poem
that is all–
my life will run
like a sentence
and
meet its full stop

పడవలు

మనిషి పడవలు చేస్తాడు
కలలతో కాగితాలతో
నిశలతో నిశ్శబ్దాలతో
గుండెలతో గుసగుసలాడే
గగనాల నీలిమతో—
బ్రతుకే తెరచాపగా
వాటిమీద వేసి
రకరకాల పడవలు
రంగురంగుల పడవలు
చీకటి కెరటాల్లో విడిచిపెట్టి
వెళ్ళిపోతాడు—

Boats

Man makes boats
with dreams, with papers
with nights, with silences
with the murmuring sighs
and
throws his life
on the boat
as sail
he makes boats
of many colours
leaves them to float
on the waves of darkness
and
disappears

అతడి నిట్టూర్పులు మోసుకుంటూ
అలల కల్లోలాలు దాటుకుంటూ
అవి పోతాయి
ఎప్పుడో ఎక్కడో
భావికాలపు దిగంత రేఖలు
చీల్చుకుని ఉదయించే
ఉషస్ తీరాలు చేరుకుంటాయి—
మనిషి ఈ తీరాల్లో
శరీరాన్ని మట్టిలో కలుపుకున్నా
ఆ తీరాల్లో
వాటిని కలుసుకుంటాడు

they move
carrying
loads of his sighs
crossing
turbulent waves
reach sometime
somewhere
in the future
where the shores
of dawn
tear open
the horizon—
though
in these shores

అప్పుడు
తెరచాప
గాలులతో కలిసి
ఈలలు వేస్తుంది

he mingles his body
with the earth
on those shores
he meets them again
then
the sails
join the winds
and
whistle

వక్రరేఖలు

సముద్రం
హృదయ కుడ్యాల మీద
ఏవో గీతలు గీస్తోంది

గాయం కార్చే కాంతిలో
జీవితం తిరగేస్తున్నాను

బయట శోకంతో ఆకాశం
చుక్కలు రాలుస్తోంది

చంద్రుడు పరచిన వెండి తువాలు మీద
పడుకున్నా
ఏ తార ఏ రహస్యం చెపుతుందో
విందామని

Curves

Sea is drawing some inarticulate lines
on the walls of the heart

in the light
that flows from the wound
i am skipping life

outside
the sky is dropping stars
in sorrow

i lay down
on the silver towel

మిణుగురు పురుగు
వెన్నెట్లో
చీకటి ప్రయాణాలు చేస్తూ
దారిలో
మరిచి పోయిందొక
వాక్యాల మూట

spread by the moon
to see
what secret
what star
will whisper
when

firefly making dark
journeys
in the moonlight
forgot a bundle
of sentences
on the way

ఒక్కతార

రాత్రి నేనూ నా దిండూ కలసి
కలలు కంటాం
పగలు నేనూ నా కలం
వాటిని పంచుకుంటాం
నా కాళ్లు సంకెళ్ళలో ఉన్నా
నా కలలు
కొండలమీద సంచరిస్తాయి

Only One Star

i and my pillow
dream
many dreams in the night
i and my pen
divide them in the day
even though my feet are in chains
my dreams wander among the hills

పైన చంద్రుడు
మబ్బుతునక వేలుపట్టుకుని
నడిపించుకుని పోతున్నాడు

కింద నాజీవిక
నిశ్శబ్దంగా కురిసే వెన్నెట్లో
నిశ్చలంగా తడిసే అడవిలా
నుల్చో ఉంది—

moon above leads the cloud
holding by its finger

here
my life stands
like a still forest

ఒక్క కలని నా ప్రపంచంగా
మలుచుకుందామని కూచుంటే
సముద్రం
సహస్ర బాహువులెత్తి
బెదిరిస్తోంది

నీలి ఆకాశపు లోతుల్లో
ఎక్కడో
ఒక్క తార——

drenched in the silent rain
of moon
when i sit to sculpture
my own world out of one dream
the sea threatens
raising a thousand hands

in the depths of the blue skies
somewhere
one star

తుఫాను

ఏమోయి తుఫాను
ఎక్కడికి పోతున్నావ్
నీ ముఖం ఎంత ప్రశాంతమైన
ఆచ్ఛాదన నీకు

ఉన్నది ఒక గుండె
వంద గాయాలకు చోటెక్కడిది
నీలో

Storm

O storm where are you going
what a peaceful cover
your face is to you
you possess one hcart
where do you hide
so many wounds?

ఓడినప్పుడు—
ఒక్కనిందలేదు ఒక్క నిట్టూర్పులేదు
నీ రస్తాలో వీస్తున్న చలిగాలి తప్ప
వీథి లాంతర్లు ముద్దలు ముద్దలుగా
కక్కుతున్న
గుడ్డికాంతి తప్ప

గెలిచినప్పుడు—
తప్పట్లులేవు తమాషాల్లేవు

In defeat not a sigh
not a curse
except cold winds on your road
except lumps of blind light
which street lamps vomit

in victory no claps
no rejoicing

వాల్ పోస్టర్ల కరతాళధ్వనులు
ఒంటరితనపు వికటాట్టహాసాలు తప్ప

నీ విప్పిన పేజీల్లో
అక్షరాలు
పక్షుల్లా ఎగిరిపోయాయి
అర్థాలు మాత్రం మిగిలి ఉన్నాయి
ఎడారిలో మైలురాళ్లలా

only the applause
of wall–posters
and the reckless laughter
of solitude

From your pages
which you uncovered
letters flew away like birds
only meanings remain
like milestones
in a desert

నా రస్తా

నా మిత్రులు ఉమారాజేశ్వరరావుగారికి
అంకితం

అదే నా రస్తా
ఏ రస్తా ప్రజాకోట్ల అడుగులతో
పునీతం అయిందో
అదే నా రస్తా

My Road

that
is my road
which is blessed
by the footsteps
of masses

ఏ రస్తా నా దేశం శరీరంలో
పల్లెలగుండా పట్నాలగుండా
మండే రక్తనాళం లా
పరుగెత్తుతోందో
అదే నా రస్తా

ఏ రస్తా
లోకం సుఖం కోసం

that is my road
which runs through
the body of my country
across the villages and towns
like a burning artery

that is my road
which wooed
the path of pain

తను కష్టాల్ని వరించిందో
అదే నా రస్తా

ఏ రస్తా యుద్ధాలు చేస్తుందో
ప్రాణాల్ని ఆటబంతుల్లా
విసిరేస్తుందో
గెలుస్తుందో ఓడుతుందో
కానీ ముందుకు పోతుందో
అదే నారస్తా

for the happiness
of the world

that is my road
which fights battles
which tosses life
like a plaything
which wins which loses
but moves forward

ఏ రస్తాలో సంకెళ్ళుకూడా
సవాల్ చేస్తాయో
ఏ రస్తాలో అపజయం కూడా
అగ్నిజ్వాలై మండుతుందో
ఏ రస్తాలో మరణం
మహా ప్రబంధంగా ప్రతిధ్వనిస్తుందో
అదే నా రస్తా......

that is my road
where even chains throw
challenges
even defeat turns back
and leaps like a flame
wherd death resounds
like an epic

that is my road
come, walk with me
my loved ones !

రంగుల చేప

బాధల్లో మునుగుతాను
సంతోషాల్లో ఉదయిస్తాను
నేను మానవ సూర్యుడ్ని—
గాలి చేత గాయాలు తిన్న ఆకులా
ఎగిరిపోకు
నాకు తెలుసు
నీ తలపులు తోటల్లో
ఒక దాన్నొకటి తరుముకుంటూ
పరుగులెత్తే పక్షుల్లా
ఉండేవి

The Human Sun

i set in pain
and rise in happiness
i am the human sun
don't be blown off
like the leaf
wounded by the wind
i know
your thoughts were
birds
chasing one another
in the garden once

ఈ నాడు నీ మనస్సు
విరిగిన ఇంద్రధనుస్సు
ఈ చెత్తకుండీల్లో
పువ్వులు వికసిస్తాయనుకోడం
నీదే తప్పు
సముద్రాలే ఎండిపోతున్నాయి
నీ కన్నీరొక లెక్కా
ప్రవహించే కాలంలో
పరుగెత్తే రంగులచేప
జీవితం—
కన్నీళ్ళ వలల్లో పడదు

now you are
a broken rainbow
because
you hoped
that flowers would bloom
in the dust-bins

oceans are going dry
what after all is a tear

life is a fish
running in the flowing stream
of time
cannot be captured
in the nets of tears

కలల గాలానికి తగలదు
బాధల్లో మునుగుతాను
సంతోషాల్లో ఉదయిస్తాను
నేను
మానవ సూర్యుడ్ని-

cannot be hooked
by the rods of dreams

i set in pain
and rise in happiness
i am the human sun

నా వాక్యం ఒక పిల్లనగ్రోవి

నేను ఒక పాటని
అడవిలో
సరిగమ లల్లుతూ
ముత్యాల గుంపుల్లా పరుగులెత్తే
వాగుని

Sentence, a flute

i am a song
i weave notes of music
in the woods
i am the stream
that runs like crowds
of pearls

i scatter myself
in the blue
i am the bird
which floats on wings

నీలిమలో
మధురిమ చల్లుతూ
రెక్కలమీద తేలిపోయే
పక్షిని

తోటలో వసంతం
గుండెలో గ్రీష్మం
ఎటు పోవాలో తెలిని
బాటసారిని

**the spring is stirring
in the garden
the summer is scorching
in the heart
i am the wayfarer
where should i go ?**

నా వాక్యం
ఒక పిల్లనగ్రోవి
లోపల గాలితప్ప అర్థం ఉండదు
గొంతు మాత్రం
ఎందుకు తియ్యగా ఉంటుందో తెలీని
దిక్కుమాలిన
పాటని–

my sentence is a flute
there is only wind in it
but no meaning
but why its voice is sweet
i am that poor song
which does not know

మరో దేవుడు

నా దేశం ఒంటిమీద
గాయాల్లా చెరువులు
కారిపోతున్న రక్తంలా
నదులు

Another God

On the body of my country
tanks of water are red wounds
rivers
are flowing blood

కండరాల కంఠానికి లొంగి
ఇక్కడ
ఆకాశం సూర్యుడ్ని అమ్ముకుంది
గుప్పెడు నక్షత్రాల కోసం

ఇన్నేళ్ళు రాసిన కాగితాలన్నీ
హిమాలయ పర్వతాలైనాయి
వాటి మీద వాడిన సిరా
ఒక మధ్యధరాసముద్రమయింది

yielding to the voices
of flesh
here
the sky
sold away its sun

for a fistful of stars
paper promises
have piled up
into himalayan hills
the wasted ink
makes a sea

and dreams
of the nation

దేశంకన్న కలలేమో
కొన్ని కాగితాల గుహల్లో
సన్యాసం పుచ్చుకున్నాయి
కొన్ని సిరాలో దూకి
ప్రాణత్యాగం చేశాయి

are going to caves of paper
to renounce the world
some
have jumped into the ink
and relinquished life

జైళ్ల కటకటాలకే
ఖర్చవు తోంది
దేశంలో ఇనుమంతా
రైళ్ళ పట్టాలకు మిగలడంలేదు
రవంత

రైతు నాగలి మోస్తున్నాడు
క్రీస్తు శిలువ మోసినట్లు

ఈ దేశపు గర్భగుడిలో
దేవుడు జీర్ణమై పోయాడు
ఆకలి వేస్తోంది
మరో దేవుడి కోసం-

now the country's iron
goes to make
prison bars
leaving none
to make railways

farmer bears the plough
like Jesus bore the cross

in the temple of this nation
the deity has been digested
now hungry for another god

పక్షిలేని తోట

ఆకాశం రమ్మంటోంది
చెట్ల సందుల్లోనించి
ఇళ్ళ కప్పుల మీది నించి
కొండ శిఖరాలెక్కి
మేఘాల గుంపుల్లో దూరి
రమ్మంటోంది—

ఋతువుల యుద్ధాల్లో
ఎన్ని పూలు నేలకు రాలేయో
చూపిస్తోంది
చూపుడువేలు లాంటి
ఏకాకి చుక్కతో—

Garden Without a Bird

the sky calls me
through the spaces of trees
over the roofto ps of houses
climbing over the peaks of hills
and protruding
through crowds of clouds

the sky calls
pointing a finger of solitary star
shows how many flowers
fell to the ground
in the wars of seasons

పక్షి లేని తోటనించి
పొమ్మంటోంది
ఒక చంద్రుడ్నిస్తా
నీ ఆత్మ చప్పరించడానికి—
రమ్మంటోంది

asks me to leave the garden
where there is no bird

it says
i shall give you a moon
to dissolve
in your soul
come

the sky calls—

నక్షత్రాల గాలివాన

ఎక్కడిదో చెట్టు ఒకటి
ఎలుగెత్తి పిలిచింది
చల్లటి తన నీడ పూల
చాపగా పరిచింది—

పిట్ట ఒకటి నీలిమలో
బిందువుగా మారింది
కష్టజీవి కుటీరాన
కంటినీరు జారింది—

Mid Summer

a tree raised her voice
and called me—
spread her cool shade
like a mat of flowers
and
welcomed me

a bird
in the blue
changed into a dot;
in the hut
of an oppressed man
rolled
a drop of tear

చేతులెత్తి గ్రీష్మానికి
చెమట బొట్టు మొక్కింది
గగనానికి ఇంద్రధనుసు
కలగాలని కోరింది—

తోటల్లో ద్రాక్షపండు
ఎండతాగి బలిసింది
పన్ను తగిలితే చాలు
రసము తుళ్ళి పడుతుంది—

sweat raised it hands
and
prayed
to the summer
wished
that sky
should become pregnant
with a rainbow

drinking the sun
in the garden
grapes grow robust;
at the touch of the teeth
juice bursts forth

మనసు ఇచ్చి గాయాలను
మమత కొనుక్కున్నది
బ్రతుకు సంతలో చివరకు
బాటసారి అయినది—

రాత్రుల్లో వీచే
నక్షత్రాల జల్లుల్లో
కలలు బాల బాలికలై
గంతులు వేస్తున్నవి

తిమిరలహరిలో పడవలు
తేలిపోవుచున్నవి—

love
bought wounds
paid with the coin
of heart,
in the end
to become a solitary
wayfarer in the fair
of life

in the storms of stars
that blow in the nights
dreams jump and dance
like boys and girls:

boats sail in the streams
of mid summer darkness

మండే గీత

నీవొక కర్రముక్కవే కావొచ్చు
కానీ అనాది సృష్టిలో తలెత్తిన
మానవ మహాకృషికి
ఏకైక చిహ్నానివి

నాగలి అని నీపేరే గానీ
నక్షత్రాల భాష విడిచి
ఆకాశం నించి
భూగోళం మీదికి
రాలిన
ఒక మండే అక్షరానివి

Plough

You maybe a mere piece of wood
but you are the one symbol of labour
that raised its head in the ancient years
of the eartn

plough maybe your name
but you are that burning letter
which fell on the earth
from the skie
abandoning the language of stars

నీ స్పర్శ మట్టిలో నిద్రిస్తున్న
కలల పరిమళాల్ని మేల్కొల్పి
దిశల్లో విదిలించింది

your touch roused
the perfumes of dreams
sleeping in the earth
and dispersed them
all over
in the empty space

నీ బలానికి అడవులు కొండలు
నదులు పొదలు తలలు వంచాయి

నీ వీర్యానికి లొంగిపోయి భూమి
ఆనందోద్రేకంతో పళ్ళూ ఇళ్ళూ
పద్యాలూ దోసిళ్ళతో
దానాలు చేసింది

before your might
knelt
the woods, the hills
the rivers
and the savanahs

drinking your sperm
earth yielded in ecstatic joy
large gifts of fruits
hearths, homes and poems

నీవు ఈ దినం చరిత్ర చరమ పేజీలో
గీచావు
మానవజాతి మధ్య ఒక మండే గీత
కార్యచోరులు కార్యశూరులు అని

శ్రమజీవుల లోకానికి ఒక
నూతన సూర్యుడ్ని
వాగ్దానం చేశావు.

today in the final page
of history
you have drawn the burning line
across the mankind
defining workers and idlers

held out the promise of a new sun
to the working classes of the world

Works by G. Seshendra Sharma

POETRY

Sohrab. A long poem in Classical Metre based on Mathew Arnold's translation of 'Sohrab & Rustom' from the Shahnama, printed in 1951. The forward is by Venkata Parvatishwara Kavulu.

Ritu Ghosh. (Cry of the Seasons) A long poem published in 1963. Forward by Kavi Samraat Shri Vishvanatha Sathyanarayana (The Recipient of Jnana Pitha Award). Translated into English by Indira Devi Dhanrajgir.

Champoo Vinodini. Humorous and satirical poems published in 1968.

Seshajyotsana. A collection of latest poems, rendered into English by Indira Devi Dhanrajgir, translated into Urdu by Dr. Gias Siddiqi with Hindi transliteration, published in 1972 by The Indian Languages Forum, Hyderabad-12.

Pakshulu. (The Birds) a collection of poems printed in 1969.

Mande Suryudu. (The Burning Sun) a new collection of poems which in its epic theme celebrates labour as its hero. Translated into english by the poet published by The Indian Languages Forum, Hyderabad-12.

Padavalu, keratalu. Telugu translation of Beaudelaires poem's Published by The Indian Languages Forum, Hyderabad-12.

Prapancha Kavita — Telugu Translations of leading Poets of the world (in print)

PLAY

Mabbullo Darbaru. (The Court in The Clouds) a play, printed in 1968, now in second edition. Translated into Urdu by Qutub Sarshar published by The Indian Languages Forum, Hyderabad-12

SHORT STORY

Viwhala. (The Agonised) collection of short stories, first printed in 1961 now in second edition. Translated into Urdu by Qutub Sarshar published by The Indian Languages Forum, Hyderabad-12

LITERARY CRITICISM

Shodasi. A revaluation of Valmiki's Epic Ramayana, printed in 1965. The foreward is by Gunderao Harkare. Translated into Hindi, published by The Indian Languages Forum Hyderabad-12.

Swarna Hamsa. (The Golden Swan) an interpretation of Harsha Bhatta's Sanskrit Classic Naishadhiya Charita, published in 1967.

Sahity Kaumudi. (The Moonlight of Literature) a collection of literary essays on classical Telugu Poets and their works, published in 1968.

Kavithwam Paaripoyindi-an assessment of techniques, sources and trends prevaiting in Telugu poetry ((in Print).

SCIENCE & OTHER ESSAYS

Narudu Nakshatralu. (Man & Stars) a collection of essays published in 1963

Oohalo. (Thoughts) a collection of eight essays published in 1969.

Vishva Vivechana. (A Study of The Universe) collection of essays first printed in 1963, now in second edition.Published by the Indian Languages forum, Hyderabad-12.

NOTE BOOK

Rakta Rekha. The Poet's Note Book, a very expressive book which is a window to his mind. A mental portrait. Published by The Indian Languages Forum, Hyderabad-12

BOOKS IN ENGLISH

Meghdoot. (The Cloud Messenger) English translation of Kalidasa's famous Classic done jointly with Indira Devi Dhanrajgir Published by The Indian Languages Forum, Hyderabad-12

Relationship of Meghdoot with The Epic Ramayana. A research work done jointly with Indira Devi Dhanrajgir. Published by The Indian Languages Forum, Hyderabad-12.

